APTEL /25/A2478

క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 | సంచిక : 238 | గురువారం 07- 05 - 2026 | పేజీలు : 4 | వెల. 2/-

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

సంఖ్యా బలం కావాలి..

విజయ్‌కు గవర్నర్ అనుమతి నిరాకరణ

చెన్నై: మే 06 క్రైమ్ కౌంటర్ న్యూస్): టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఏఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది.

ఏపీలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం

అమరావతి, మే 06 క్రైమ్ కౌంటర్ న్యూస్): రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 17వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులు 39 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నాయి. విశాఖపట్నంలో రిలయన్స్ సంస్థ రూ.1 లక్ష కోట్లతో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. కడపలో అదానీ సంస్థ రూ.12 వేల కోట్లతో హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును చేపట్టనుంది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను స్థాపించనుంది. ఈ ప్రాజెక్టులకు నిర్దేశిత గడువుకు ముందే అనుమతులతో ఓ బ్రాండ్ సృష్టిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు

నాయుడు పేర్కొన్నారు.

బెంగాల్ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముహూర్తం ఖరారు

కోల్‌కతా, మే 06 క్రైమ్ కౌంటర్ న్యూస్): పశ్చిమ బెంగాల్‌లో ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దీంతో భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తుంది. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే అంశంపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో వరుసగా చర్చలు జరుపుతోంది. అయితే పశ్చిమ బెంగాల్ రాజకీయాలకు సంబంధించిన కీలక పరిణామం చోటు చేసుకుంది. మే 9వ తేదీ (శనివారం) ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆ రాష్ట్ర బీజేపీ

2 తో

విజయ్‌కి అధికారికంగా మద్దతు ప్రకటించిన కాంగ్రెస్..

చెన్నై: మే 06 క్రైమ్ కౌంటర్ న్యూస్): తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టీవీకే పార్టీకి కాంగ్రెస్ అధికారిక మద్దతు ప్రకటించింది. విజయ్ నేతృత్వంలోని టీవీకేకు మద్దతు తెలుపుతూ ఏఐసీసీ తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. మతతత్వ శక్తులను కూటమిగా దూరంగా ఉంచాలనే ప్రధాన లక్ష్యంతోనే ఈ మద్దతు ఇస్తున్నట్లు గిరీశ్ చోడంకర్

2 తో

విజయ్‌కు గవర్నర్ ఆహ్వానం..

ప్రమాణ స్వీకారానికి రాహుల్

చెన్నై: మే 06 క్రైమ్ కౌంటర్ న్యూస్): తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి. తమిళనాడు కాంగ్రెస్ శాసనసభాపక్షం టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతు తెలుపుతూ విజయ్‌ను బుధవారం ఉదయం కలిసింది. ఈ నేపథ్యంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో విజయ్ కలుసుకోనున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. ఈ విషయాన్ని గవర్నర్ సైతం ధ్రువీకరించారు. ఈనెల 7న చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకారానికి విజయ్ పార్టీ సన్నాహాలు చేస్తుండగా, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఈ ప్రమాణస్వీకారానికి హాజరయ్యే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

వేగంగా పరిణామాలు

టీవీకేకు మద్దతు ఇవ్వాలని విజయ్ నేరుగా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వాన్ని

2 తో

వైద్యుల గైర్హాజరుపై ప్రభుత్వం సీరియస్..

51 మందికి ఉద్వాసన

అమరావతి, మే 06 క్రైమ్ కౌంటర్ న్యూస్): ప్రభుత్వ వైద్యుల అనధికార సెలవులపై ఏపీ సర్కార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 51 మందిపై కఠిన చర్యలకు ఉపక్రమించింది. వైద్యుల బాధ్యతారాహిత్యాన్ని ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 51 మంది బోధనాసుపత్రి (టీచింగ్ హాస్పిటల్) వైద్యులను ప్రభుత్వం విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తొలగింపునకు గురైన వారిలో వివిధ హోదాలకు చెందిన వైద్యులు ఉన్నారు. వీరిలో 8 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు. త్వరలోనే మరో ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా ఇటువంటి చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. విధులకు గైర్హాజరైన

2 తో

అభివృద్ధిని అడ్డుకుంటే తొక్కిపడేస్తాం

కృష్ణా జిల్లా, మే 06 క్రైమ్ కౌంటర్ న్యూస్): బందరు చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఈరోజు(బుధవారం) బందరులో తాగునీటి పైపులైన్లు, డీడబ్ల్యూఎమ్ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ..

2 తో

సముద్రంలో చిక్కుకున్న భారత నౌక..

రక్షించిన పాకిస్థాన్

ఇంటర్నెట్ డెస్క్: భారత్, పాకిస్థాన్ మధ్య తరచూ గొడవలు జరుగుతుంటాయి. ఇరు దేశాలు బద్ధశత్రువులైనప్పటికీ అవసరమైనప్పుడు పరస్పరం

2 తో

గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

బెంగాల్ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముహూర్తం ఖరారు

అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య బుధవారం కోల్‌కతాలో ప్రకటించారు. ఉదయం 10 గంటలకు మహానగరంలోని ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

గురువారం సాయంత్రం కోల్‌కతాలో శాసనసభా పక్ష సమావేశం జరుగుతుందని సమీక్ భట్టాచార్య తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్రం మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే నాయకులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా కొలువుదీరనున్న మంత్రి వర్గంలో దాదాపు 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర నాయకత్వం చెబుతుంది. మరోవైపు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికే దృష్టి కేంద్రీకరించారు.

వైద్యుల గైర్హాజరుపై ప్రభుత్వం సీరియస్.. 51 మందికి ఉద్వాసన

వారిలో కాకుండా, మరో 33 మంది వైద్యులకు ప్రభుత్వం ఛార్జిమెమోలు జారీ చేసింది. వైద్య సేవలకు ఎటువంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

విజయ్‌కు గవర్నర్ ఆహ్వానం.. ప్రమాణ స్వీకారానికి రాహుల్

కోరినట్టు ఆ పార్టీ ఎంపీ, సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలియజేయడంతో పార్టీ తమిళనాడు శాసనసభాపక్షం బుధవారం చెన్నైలో సమావేశమైంది. ఈ సమావేశంలో టీవీకేకు మద్దతు తెలపాలని నిర్ణయం తీసుకున్నారు. దీనిని ఏఐసీసీ తమిళనాడు ఇన్‌చార్జి గిరిశ్ చోడంకర్ అధికారికంగా ప్రకటించారు. అనంతరం చెన్నైలోని టీవీకే ప్రధాన కార్యాలయంలో విజయ్‌ను కాంగ్రెస్ నేతలు కలుసుకుని మద్దతు తెలియజేశారు. తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు 108 సీట్లలో గెలుపు అవసరం కాగా, టీవీకే 108 సీట్లు గెలుచుకుంది. 5 సీట్లు గెలిచిన కాంగ్రెస్ మద్దతు ప్రకటించడంతో ఆ బలం 113కు చేరింది. పాట్టాలి మక్కల్ కట్టి (పీఎంకే) నుంచి ఎంపికైన నలుగురు ఎమ్మెల్యేలు కూడా విజయ్‌ను ఆయన నివాసంలో కలిసారు. కాగా, తలో రెండు స్థానాలు గెలిచిన సీపీఐ, సీపీఐ, వీసీకేతో పాటు ఒక చోట గెలిచిన ఐయూఎంఎల్ కూడా టీవీకేకు మద్దతిచ్చే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

విజయ్‌కి అధికారికంగా మద్దతు ప్రకటించిన కాంగ్రెస్..

వెల్లడించారు. తమిళనాడులో లౌకిక, అభ్యుదయ, సంక్షేమ ప్రభుత్వాన్ని అందించడమే తమిళనాడు ప్రజల తీర్పు ఉద్దేశమని గిరీశ్ వ్యాఖ్యానించారు. కేవలం ప్రభుత్వ ఏర్పాటుకే కాకుండా భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థలు, లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికల్లోనూ టీవీకేతో కలిసి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో తమిళనాడులో కొత్త రాజకీయ సమీకరణాలకు కాంగ్రెస్– టీవీకే పొత్తు తెరలేపినట్లు అయ్యింది.

అభివృద్ధిని అడ్డుకుంటే తొక్కిపడేస్తాం: మంత్రి కొల్లు రవీంద్ర

బందరులోని ప్రతి ప్రాంతానికి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు అందించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆరోపణలు, విమర్శలు తప్ప మాజీ మంత్రి పేర్నినానికి బందరు అభివృద్ధి పట్టదని విమర్శించారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే తొక్కి పడేస్తామని కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు.గతంలో రోడ్లను కూడా పట్టించుకోలేదని వైసీపీపై మంత్రి విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంతలు లేని మచిలీపట్నాన్ని సాకారం చేశామన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ.28 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించామని తెలిపారు. మచిలీపట్నంలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదేళ్లు మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.గతంలో ఎంపీగా పని చేసిన కొనకళ్ల నారాయణ రావు, ప్రస్తుత ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషితో కేంద్రం నుంచి నిధులు వచ్చాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సమకూర్చి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రాంతంలో ఇనుము దొంగిలించేశారంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు చూపించమంటే తేలుకుట్టిన దొంగల్లా పారిపోతున్నారని మండిపడ్డారు. మార్కెట్ యార్డులో పెట్టిన ఇనుము పాడైపోతుంటే.. దాన్ని వేరే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం కోసం వినియోగించడంలో తప్పేముందని ప్రశ్నించారు. తప్పు జరిగితే ఫిర్యాదు చేయాలని.. కానీ అధికారులను బెదిరించడం దుర్మార్గమని మండిపడ్డారు. 2014–19 మధ్య పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను గత ఐదేళ్లు లబ్ధిదారులకు అందకుండా పాడుబెట్టారని మంత్రి ఆరోపించారు. కరగ్రహారం లే అవుట్ పేరుతో వైసీపీ నాయకులు పేదల భూములను తక్కువ ధరకు కొని ప్రభుత్వానికి అధిక ధరకు అమ్మి లాభాలు పొందారని వ్యాఖ్యానించారు. ఇళ్లు కట్టుకోవడానికి కూడా పనికిరాని ప్రాంతాల్లో భూ కేటాయింపుల పేరుతో దోచుకున్నారని ఫైర్ అయ్యారు. ఆ లే అవుట్లలో రోడ్లు, తాగునీటి సౌకర్యాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని పేర్ని నాని, జగన్ రెడ్డిని ప్రశ్నించారు. పేర్నినాని రోజూ మీడియా ముందుకు వచ్చి చెత్త ఆరోపణలు చేయడం తప్ప అభివృద్ధి కోసం ఒక్క ఆలోచన కూడా చేయలేదని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

సముద్రంలో చిక్కుకున్న భారత నౌక.. రక్షించిన పాకిస్థాన్

సాయం చేసుకుంటాయి. ఇప్పటికే అనేక సందర్భాల్లో పాకిస్థాన్‌కు భారత్ సాయం చేసింది. తాజాగా ఇండియాకు పాకిస్థాన్ సాయం చేసింది. భారతీయులు నడి సముద్రంలో ప్రమాదంలో చిక్కుకోగా స్పందించిన పాక్ సాయం చేసిందని సమాచారం. ఓ అంతర్జాతీయ మీడియా కథనం ప్రకారం..ఇటీవల గుజరాత్‌లోని పోర్‌బందర్ పోర్ట్ నుంచి ఎంవి గౌతమ్ అనే కార్గో షిప్ మస్కట్‌కు బయలుదేరింది. ఈ నౌక అరేబియా సముద్రంలో ప్రయాణిస్తుండగా సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో కంట్రోల్ కోల్పోయి ప్రమాదంలో చిక్కుకోవడంతో షిప్‌లోని సిబ్బంది కంగారుపడిపోయారు. వెంటనే పాకిస్థాన్ సాయం కోరగా పాజిటివ్‌గా స్పందించింది. మానవత్వాన్ని చాటుకుంటూ నౌకలో ఉన్న సిబ్బందిని కాపాడింది పాక్ నేవీ. సిబ్బందికి ఆహారం, వైద్య, ఇతర అత్యవసర సహాయాన్ని అందించారు. ప్రమాద సమయంలో ఎంవి గౌతమ్ షిప్‌లో ఆరుగురు భారతీయులు, ఓ ఇండోనేషియా పౌరుడు ఉన్నారు. నౌక ఆగిపోవడంతో మొదట ముంబైలోని మారిటైమ్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్‌కు సమాచారం అందించారు. వాళ్లే పాకిస్థాన్‌కు సహాయం కోసం సమాచారం పంపారు. ఆ సమయంలో పాకిస్థాన్ నేవీకి చెందిన పిఎంఎస్ఎస్ అనే ఓ నిఘా నౌక అటువైపే పెట్రోలింగ్ చేస్తోంది. మారిటైమ్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్ నుంచి సమాచారం అందగానే పాక్ నేవీ అధికారులు వెంటనే 'ఎంవి గౌతమ్' దగ్గరకు చేరుకుని కాపాడారు. ఇలా అంతర్జాతీయ జలాల్లో ప్రమాదాలు జరిగితే దగ్గర్లోని దేశం సహాయం అందించాలి. ఇలా అంతర్జాతీయ నిబంధనల ప్రకారమే పాకిస్థాన్ ఈ సహాయం చేసింది.

ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమైన డాక్టర్ అశోక్ కుమార్

ది 06 మే 2026. అద్దంకి (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్) అద్దంకి మండలం కొటికలపూడి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ సీతాలక్ష్మణ హనుమత్సమేత శ్రీ కోదండరామచంద్ర స్వామి వారి దేవస్థాన ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ప్రజలతో మమేకమై వారి సమస్యలు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం పట్ల తమ పార్టీ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నట్లు సమాచారం, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సామాజిక ఐక్యత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అద్దంకి మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ గుజ్జుల జగన్మోహన్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

10వ తరగతి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందన సభను నిర్వహించిన శ్రీ సరస్వతి హై స్కూల్

పెద్దవడుగూరు,క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందన సభను శ్రీ సరస్వతి హై స్కూల్ నందు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మారుతి ప్రసాద్ గారు మాట్లాడుతూ... పెద్దలు చెప్పినట్లుగా కష్టేఫలి అనేదానికి నిదర్శనమే ఈనాడు మా పాఠశాల విద్యార్థులు మండల టాపర్లుగా నిలవడం మరియు 37 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించిన వారు మన విద్యార్థులే కావడం. మా విద్యార్థి మార్కులను చూసి తమ తల్లిదండ్రుల ముఖాల్లో ఆనందం చూడాలని మా ఉద్దేశం ఈ కార్యక్రమంలో చాలా మందిలో ఆ ఆనందం కనిపిస్తున్నందుకు మాకు ఎంతో గర్వంగా ఉందని ఆయన అన్నారు.మా విద్యార్థులను అత్యుత్తమ మార్కులతో మాత్రమే కాకుండా సంస్కృతి,సంస్కారం మానవతా విలువలతో సమాజంలో పలు రంగాల్లో ఉన్నత స్థానం లో ఉండే విధంగా తీర్చిదిద్ది పంపుతామని మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించి, ఉత్తీర్ణత సాధించిన ప్రతి ఒక్క విద్యార్థికి వారి ఫోటో మార్కులతో కూడిన జ్ఞాపికను అందచేశారు. మా పిల్లలకు చేతిరాతలో ప్రత్యేక శిక్షణ ఇప్పించడం,ఎప్పటికప్పుడు టెస్ట్ లను నిర్వహించడం,సందేహాలను వెంటనే నివృత్తి చేసి,వెనుక బడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపే ఉపాధ్యాయులను ఏర్పాటు చేయడం మరియు ఇంటరాక్టివ్ ప్యానెల్స్ ద్వారా బోధన ఇలా ఎన్నో సౌకర్యాలను కల్పించి మా పిల్లల విజయానికి కారణం అయిన మారుతి ప్రసాద్ గారికి కృతజ్ఞతలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కృష్ణ, ప్రధానోపాధ్యుడు వినయ్ కుమార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినుల ప్రభంజనం

– సమ్మర్ ఎటిసి క్యాంప్‌లో ఎన్.సి.సి కేడెట్ల ఘన విజయం.

ది 06 మే 2026. (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్) గుంటూరు జిల్లాలోని నంబూరులో నిర్వహించిన ఎన్‌సీసీ సమ్మర్ ఏటీసీ (యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్) శిబిరం విజయవంతంగా ముగిసింది. ఏప్రిల్ 25 నుంచి మే 4, 2026 వరకు జరిగిన ఈ శిబిరంలో మొత్తం 40 మంది బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల కేడెట్లు పాల్గొన్నారు. శిబిరం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో కేడెట్లు అద్భుత ప్రతిభ కనబరచి మొత్తం 22 బంగారు పతకాలు, 12 వెండి పతకాలు సాధించారు. కేడెట్ల కృషి, క్రమశిక్షణ, మరియు పట్టుదల ప్రతిఫలంగా ఈ విజయాలు లభించాయని నిర్వాహకులు తెలిపారు. ఇక మరో విశేషం ఏమిటంటే, 2/4 ఎఐఎంఎల్ విభాగానికి చెందిన వై. వర్షిత మరియు ఎస్‌కే. జరీనా అనే ఇద్దరు కేడెట్లు ఇంటర్ బెటాలియన్ పోటీలలో మెరుగైన ప్రదర్శనతో ఇంటర్ డైరెక్టరేట్ స్పోర్ట్స్ షూటింగ్ ఛాంపియన్షిప్ శిబిరానికి ఎంపికయ్యారు. ఈ ఇద్దరు కేడెట్లు మే 5 నుండి మే 14, 2026 వరకు వీవీఐటీయూ, నంబూరులో జరిగే తదుపరి శిక్షణ శిబిరంలోపాల్గొని, ఉన్నత స్థాయి ఎంపిక కోసం సిద్ధం కానున్నారు. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యం, ఎన్‌సీసీ అధికారులు మరియు అధ్యాపకులు కేడెట్లను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

బయో టెర్రర్ కుట్రపై ఎన్ఐఏ ఛార్జ్‌షీట్..

మే 06 క్రైమ్ కౌంటర్ న్యూస్):దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బయో టెర్రరిజం కుట్ర కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు కీలక ముందడుగు వేశారు. బహిరంగ ప్రదేశాల్లో విషప్రయోగం ద్వారా అమాయక ప్రజలను చంపాలని ప్లాన్ చేసిన నిందితులపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు.

నిందితులు ఎవరు?..

ఈ కేసులో ప్రధానంగా ముగ్గురిపై ఎన్ఐఏ అధికారులు అభియోగాలను మోపారు. వీరిలో డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్, అమ్జత్‌తో సహా ముగ్గురిపై ఎన్ఐఏ అధికారులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. మొహియుద్దీన్ చైనాలో వైద్య విద్య (వీడీడీ) అభ్యసించాడు. తనకున్న వైద్య పరిజ్ఞానాన్ని దేశ వ్యతిరేక కార్యకలాపాలకు వాడాలని అతడు ప్లాన్ చేశాడని అధికారులు తెలిపారు.

'రైసిన్'తో విషప్రయోగం..

బహిరంగ ప్రదేశాల్లో విషప్రయోగం చేసేందుకు నిందితులు కుట్ర చేశారని ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. గుజరాత్‌లో మొదట అమలు చేసే విధంగా నిందితులు ప్లాన్ చేశారు. రైసిన్ ద్వారా విషప్రయోగానికి కుట్ర చేశారు. ప్రముఖ ఆలయాలు, రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్నారు. గాలి, ఆహారం, నీటి ద్వారా ఈ విషాన్ని ప్రయోగించి భారీ ప్రాణనష్టం కలిగించాలనేది వీరి ప్లాన్ అని అధికారుల దర్యాప్తులో తేలింది.

గుజరాత్‌లో మొదటగా ప్లాన్..

వారి ప్లాన్‌లో భాగంగానే గత ఏడాది నవంబర్ 7వ తేదీన వీరు గుజరాత్‌లో సంచరిస్తుండగా, అహ్మదాబాద్ సమీపంలోని అదాలత్ టోల్ ప్లాజా వద్ద గుజరాత్ ఏటీఎస్ అధికారులు వీరిని పట్టుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును ఎన్ఐఏకు అప్పగించారు. డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ చైనాలో చదువుకున్న సమయంలోనే తీవ్రవాద భావజాలానికి ఆకర్షితుడైనట్లు అనుమానిస్తున్నారు. ఈ కుట్ర వెనుక విదేశీ ఉగ్రవాద సంస్థల హస్తం ఉందా అనే కోణంలోనూ ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఛార్జ్‌షీట్ దాఖలుతో నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఎన్ఐఏ అధికారులు భావిస్తున్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా ఇలాంటి 'బయో టెర్రర్' కుట్ర బయటపడటంతో భద్రతా సంస్థలు మరింత అప్రమత్తమయ్యాయి.

బాపట్ల జిల్లా సముద్ర తీర ప్రాంతాలకు విచ్చేసే యాత్రికులకు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ కీలక సూచనలు

పోలీస్ శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలి
సూచించిన లోతు దాటి లోపలికి వెళ్లరాదు
సముద్ర తీరంలో మద్యం సేవించరాదు, మద్యం సేవించి సముద్రంలోకి దిగరాదు
పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు ఉండాలి
ఇతరులను ఇబ్బందులకు గురి చేసినా, వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా చట్టపరమైన చర్యలు తప్పవు

తేది 06 మే 2026 . (బాపట్ల బ్యూరో రెడ్డి వార ప్రసాద్) వేసవి సెలవుల నేపథ్యంలో బాపట్ల జిల్లా పరిధిలోని సూర్యలంక, చీరాల వాడరేవు, రామాపురం బీచ్ తదితర సముద్ర తీర ప్రాంతాలకు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో యాత్రికులు వస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ పలు కీలక సూచనలు చేశారు. సముద్ర తీర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా సముద్రంలో లోతుగా వెళ్లకుండా హెచ్చరిక బోర్డులను గమనించి నడుచుకోవాలని సూచించారు. పిల్లలను ఎప్పుడూ పెద్దల పర్యవేక్షణలో ఉంచాలని, ఒంటరిగా సముద్రంలోకి వెళ్లవద్దని ప్రజలకు సూచించారు.వృద్ధులు, చిన్నారులు బీచ్ ప్రాంతాల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని, వృద్ధులు ఎక్కువసేపు ఎండలో తిరగకుండా తగినంత నీరు తాగుతూ ఉండాలని, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చిన్నారులు సముద్ర తీరానికి దగ్గరగా వెళ్లకుండా ఎప్పుడూ తల్లిదండ్రులు లేదా పెద్దల పర్యవేక్షణలోనే ఉండాలని స్పష్టం చేశారు. అలల ప్రభావం ఒక్కసారిగా మారే అవకాశం ఉన్నందున చిన్నారులను ఒంటరిగా వదిలేయకూడదని హెచ్చరించారు. మద్యం సేవించి సముద్రంలో దిగడం ప్రమాదకరమని తెలిపారు. సముద్ర తీర ప్రాంతాల్లోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినా, మద్యం సేవించి సముద్రంలో దిగినా, ఇతరులకు ఇబ్బంది కలిగించినా లేదా అసభ్యంగా ప్రవర్తించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. యాత్రికుల భద్రత దృష్ట్యా సముద్ర తీర ప్రాంతాల్లో పటిష్టమైన పోలీస్ పందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డ్రోన్‌లతో సముద్ర తీర ప్రాంతాల్లో నిఘా ఉంచుతున్నామన్నారు. ప్రజలు సహకరిస్తేనే ప్రమాదాలను నివారించగలమని, జాగ్రత్తగా ఉండి ఆహ్లాదకరంగా సముద్ర తీర ప్రాంతాల్లో గడిపి సంతోషంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు లేదా పోలీస్ శాఖ సహాయం అవసరమైనప్పుడు దగ్గర్లో ఉన్న పోలీసులకు లేదా 112 నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు తెలిపారు.

అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం సహించేది లేదు : బాపట్ల కలెక్టర్ ఆదేశాలు

- గడువులోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి: కలెక్టర్
- జిల్లాలో అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష..
- పనుల్లో జాప్యం సహించేది లేదు..

ది 06 మే 2026. (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్) జిల్లాలో కొనసాగుతున్న అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వారాంత ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఖనిజ ఫౌండేషన్ పనుల పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, వీక్లీ డెవలప్మెంట్ ఫోటోలు ఎందుకు అప్డేట్ చేయలేదని గనుల శాఖ అధికారిని ప్రశ్నించారు. ఎంపీఎఫ్‌సీ పరిధిలో నిర్మాణంలో ఉన్న 30 గోదాములను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఐసీడీఎస్ నిర్మాణ పనులను ఆలస్యం లేకుండా ముగించాలని, ప్రతి వారం పనుల ప్రగతిని ఫోటోల రూపంలో సమర్పించాలని అధికారులకు సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేయాలని, నిర్మాణంలో ఉన్న రహదారులను ఈ నెలాఖరుకల్లా ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. 'పీఎం సూర్య ఘర్' పథకం, మోడల్ సోలార్ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్‌హెచ్-167ఏ, రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించేలా ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. గడువులను ఖచ్చితంగా పాటించాలని, జాప్యం ఏ మాత్రం సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జునరావు, మార్కెటింగ్ శాఖ ఏడి రమేశ్ బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, జిల్లా గనుల శాఖ ఏడి శ్రీనివాస్,విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బాపట్ల కలెక్టర్ ప్రశంసలు

ది 06 మే 2026. (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్) ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమశాఖల వసతి గృహాలలో విద్యనభ్యసిస్తూ పది, ఇంటర్మీడియట్ పరీక్షలలో అధికంగా మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి బుధవారం ప్రశంసించారు. బాగా చదివి ఉత్తీర్ణులై, జిల్లాకు మంచి పేరు తెచ్చారని ప్రోత్సహిస్తూ వారిని ప్రశంసా పత్రాలు, పతకాలతో ఆయన సత్కరించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ఉంటూ అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని కలెక్టర్ చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులంతా తమ భావి జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. తమలోని నైపుణ్యాలకు మెరుగులు దిద్దుకుంటూ ముందుకు సాగాలన్నారు. వసతి గ్రహాలలో చేరే విద్యార్థులందరికీ మీరే స్ఫూర్తిగా నిలవాలన్నారు. కొత్తగా వసతి గృహాలలో చేరే విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఎస్సీ వసతి గృహాల నుంచి పదో తరగతిలో జల్లి పవన్ కుమార్ 578 మార్కులు, చిప్పల శృతి 564 మార్కులు, బొడ్డు నిఖిల్ 558 మార్కులు, నల్లబోతుల పద్మజ 536మార్కులు, దాసరి యువరాజ్ 529 మార్కులు, సిద్దాబత్తిన ధనుష్ కుమార్ 528 మార్కులు సాధించారన్నారు. రేపల్లె, పర్చూరు, రేపల్లె, చెరుకూరు మండలంలోని వసతి గృహాలు నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. ఎస్సీ వసతి గృహాలలో ఉంటూ ఇంటర్మీడియట్ లో ఆరెవరపు లీలాగోపి 952 మార్కులు సాధించారని కలెక్టర్ చెప్పారు. గొల్ల శ్రీజ 936 మార్కులు, దొండపాటి శ్రీమంత్ 918 మార్కులు, చింతా రాజేష్ 918 మార్కులు, గేర ఆశ 910 మార్కులు, కొల్లూరు హేమంత్ కుమార్ 901 మార్కులు సాధించారన్నారు. రేపల్లె, చీరాల వసతి గృహాలు నూరు శాతం ఉత్తీర్ణులయ్యారన్నారు.

ఎస్టీ సంక్షేమ శాఖ వసతి గృహాల నుంచి సన్నెయేల లక్ష్మీ రేవతి 528 మార్కులు, పులి లక్ష్మి ప్రసన్న 513 మార్కులు సాధించడం సంతోషదాయకమన్నారు. బీసీ సంక్షేమశాఖ వసతి గృహాలలో ముగ్గురు విద్యార్థులు 423 మార్కులకు మించి ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. అలాగే బీసీ సంక్షేమ కళాశాల వసతి గృహాల నుంచి 966 మార్కులు దాటిన విద్యార్థులు ముగ్గురు ఉండడం అభినందనీయమన్నారు. విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొని కలెక్టర్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజధిబోరా, బిసి సంక్షేమ శాఖ అధికారి జయరామయ్య, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అమరసుబ్బయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

పంజాబ్‌లో రెండు భారీ పేలుడు ఘటనలు.. అప్రమత్తమైన భద్రతా దళాలు..

మే 06 క్రైమ్ కౌంటర్ న్యూస్): పంజాబ్: రెండు వేర్వేరు ప్రాంతాల్లో పేలుడు ఘటనలు పంజాబ్ వ్యాప్తంగా కలకలం సృష్టించాయి. నిన్న (బుధవారం) రాత్రి జలంధర్, అమృత్‌సర్ ప్రాంతాల్లో ఒక్కసారిగా పేలుళ్లు జరగడంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. మొదట జలంధర్‌లోని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ప్రధాన కార్యాలయం వెలుపల పేలుడు జరగగా.. గంటల వ్యవధిలోనే అమృత్‌సర్ ఖాసా ప్రాంతంలోని సైనిక శిబిరానికి సమీపంలో మరో పేలుడు జరిగింది.జలంధర్‌లో బుధవారం రాత్రి సుమారు 8:15 గంటల ప్రాంతంలో పార్క్ చేసిన ద్విచక్రవాహనం పేలిపోయింది. బీఎస్ఎఫ్ పంజాబ్ ప్రధాన కార్యాలయం బయట పార్క్ చేసిన స్కూటర్ ఒక్కసారిగా బ్లాస్ట్ అయింది. ఈ పేలుడు ఘటన స్థానికంగా భయాందోళనలు సృష్టించింది. అయితే, ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు సహా అందరూ ఊపిరి పీల్చుకున్నారు. జలంధర్ ఘటన జరిగిన కొన్ని గంటలకే అమృత్‌సర్‌లోని ఖాసా ప్రాంతంలో మరో పేలుడు సంభవించింది. రాత్రి సుమారు 10:30 గంటల ప్రాంతంలో సైనిక శిబిరం సమీపంలో పేలుడు జరిగింది. పేలుడు ధాటికి క్యాంపస్ గోడలు కంపించాయి. దీని శబ్దం సుమారు కిలోమీటరు పైగా వినిపించిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో కూడా ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు అధికారులు నిర్ధారించలేదు. ఈ రెండు సంఘటనలతో స్థానిక పోలీసులు, భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. ఘటనా స్థలాలకు చేరుకుని పేలుళ్లకు గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. మరోవైపు ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగి సాక్ష్యాలను సేకరిస్తున్నాయి. ఈ రెండు పేలుళ్ల మధ్య ఏదైనా సంబంధం ఉందా? అనే విషయాన్ని కనిపెట్టేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. దీంతో పేలుడు జరిగిన ప్రాంతాలు సహా పంజాబ్ వ్యాప్తంగా అధికారులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

దళిత క్రైస్తవుల ఎస్సీ హోదాను తొలగించటం అత్యంత దారుణం.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే వరకు మా పోరాటం ఆగదు- కాల్వ రవి.

క్రైమ్ కౌంటర్ నరసరావుపేట(ప్రతిని ధి.జీ.ఎం.కే. గాంధీ) - చర్చిలకు వెళ్లే దళితుల ఎస్సీ హోదాను తొలగించటం అత్యంత దారుణమని అంబేద్కర్ ఆశయ సాధన సమితి జాతీయ అధ్యక్షులు కాల్వ రవి అన్నారు.స్థానిక విజయ్ రెసిడెన్సి లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీలు క్రైస్తవం లోకి మారితే ఎస్సి సర్టిఫికెట్ లను రద్దు చేసే జిఓను తక్షణమే ఉపశం హరించుకోవాలని డిమాండ్ చేసారు. చర్చిలకు వెళ్లే వారి ఎస్సి హోదాను రద్దు చేయటం ఎస్సీలపై పక్షపాత ధోరణి కనిపిస్తుందని అన్నారు. తక్షణం ఈ జీవోను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 1950 రాష్ట్రపతి ఆర్డినెన్స్ ను సవరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కల్పించాలని లక్ష సంతకాల ఉద్యమం చేపట్టిన రంజిత్ ఓఫిర్ కు మద్దతుగా ఆ ఉద్యమంలో భాగస్వానులం అవుతామని తెలిపారు. క్రైస్తవ మతం పుచ్చుకొని చర్చిలకు వెళ్లే అగ్రవర్ణా ల వారికి లేని చట్టం ఎస్సీలకు మాత్రమే ఎందుకు వర్తింపచేయాలని కాల్వ రవి ఆవేదన వ్యక్తం చేశారు.మంద కృష్ణ మాదిగ పార్టీలకు అతీతంగా దీనిపై పోరాటం చేయాలని కోరారు.ఆపోరాటానికి మా మద్దతు ఉంటుందని తెలిపారు. క్రైస్తవులకు ఎస్సీ,ఎస్టీ చట్టం అమలు చేయాలని లేదంటే ఈ దేశంలో వారిపై దాడులు పెరిగిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దీనిపై స్పందించి క్రైస్తవులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈనెల 21వ తేదీన నరసరావుపేటలో జరిగే శాంతియుత ర్యాలీలో క్రైస్తవ మరియు అన్ని దళిత సంఘాల వారు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రొంపిచర్ల గ్రేస్ ఫెలోషిప్ పాస్టర్ల ప్రసిడెంట్ కాల్వ ఏసుపాదం,సెక్రటరీ ఇజ్రాయెల్,బ్రహ్మారెడ్డి,రాంబాబు,రాజు,నోవా హ్,ఏసురత్నం, బాలస్వామి, ఈశ్వరమ్మ,శిరీష, ఇందిర, ఉషారాణి,అన్నారావు, దుర్గ,శివ కుమారి,సురేష్, జాయ్,కిరణ్,ఆంధ్ర ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు,అంబేద్కర్ ఆశయ సాధన సమితి కార్యకర్తలు,పాస్టర్స్ పాల్గొన్నారు.

చంద్రాజుపాలెం గ్రామంలో ప్రజల వద్దకు ప్రవీణ్

క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోనీ బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో మంగళవారం ప్రజల వద్దకు ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని నిర్వహించిన పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడపాలనే ఉద్దేశంతోనే మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందించాలనే లక్ష్యంగా ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమాన్ని చేపట్టానని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాలలో అధికారులు ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలని తెలియజేశారు. వివిధ రకాల సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించి తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను సభా ప్రాంగణంలోనే పరిష్కారం చూపారు. రాబోయే రోజుల్లో మరింతగా పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చంద్రబాబు లోకేష్ బాబు గారితో ఎల్లవేళలా నియోజకవర్గంలోని అభివృద్ధి గురించి చెబుతూ కావాల్సిన అడుగుతున్నానని గెలిపించిన నీకు 100% న్యాయం చేయాలని ఆరాటపడుతున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు , మండల పార్టీ అధ్యక్షులు అక్కల రామిరెడ్డి, ఇంకా వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

విద్యార్థుల ప్రతిభకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అభినందనలు

క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన బెల్లంకొండ మండలంలోని విద్యార్థులను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల విజయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వారి మార్గదర్శకత్వం, ప్రోత్సాహంతోనే విద్యార్థులు ఈ స్థాయి విజయాలు సాధిస్తున్నారని అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు ఆకాంక్షిస్తూ, వారి ప్రతిభ రాష్ట్రానికి గర్వకారణమవుతుందని అన్నారు. ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంఈవో, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

75 తాళ్లూరు పీఎం శ్రీ హైస్కూల్ విద్యార్థునులకు మెరిటోరియస్ స్టూడెంట్స్



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు షేక్.సాధికా,జంగాల వీర తేజస్విని లు గ్రామీణ ప్రాంత పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచనందుకు విద్యార్థి వికాస వాహిని (వి.వి.వి) సంస్థ కంకిపాడు వారు ఇచ్చే ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ప్రతిభ పురస్కారాలను ఈ నెల 9వ తారీఖు శనివారం విజయవాడలోని రామమోహన గ్రంథాలయంలో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ సంస్థ కార్యదర్శి డి.దేవానంద రెడ్డి, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ ఆర్వీ సుబ్బారావు,సావంత్ గ్రూప్ ఆఫ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ యార్లగడ్డ వి.ప్రసాద్,విద్యార్థి వికాస వాహిని సంస్థకి చెందిన వేములపల్లి కేశవరావు,మర్రి శ్రావణి తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తారు. ఈ పురస్కారానికి ఎంపికైన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు,పీసి చైర్మన్ జీవి.హనుమంత రావు,గ్రామ పెద్దలు అభినందించారు.

మల్లేనిపల్లిలో గడ్డివామి దహనం: రూ. 2 లక్షల నష్టం,

పెద్ద వడుగూరు, మే 06 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్మండల పరిధిలోని మల్లేనిపల్లి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఘాతుకానికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన నాగార్జున యాదవ్‌కు చెందిన పశువుల గ్రాసం (పొట్టు వామి)కి దుండగులు నిప్పు పెట్టారు.

ఘటన వివరాలు:

పొలంలో నిల్వ ఉంచిన గడ్డివామి ఒక్కసారిగా మంటల్లో చిక్కుకోవడాన్ని గమనించిన స్థానికులు, యజమానికి సమాచారం అందించారు. వెంటనే మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే గడ్డివాము పూర్తిగా కాలి బూడిదైంది. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు రూ. 2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు నాగార్జున యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది పొడవునా పశువుల కోసం దాచుకున్న మేత కాలిపోవడంతో బాధితుడు కన్నీరుమున్నీరవుతున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో కావాలని నిప్పు పెట్టి ఉంటారని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు..

ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : బుధవారం తమ స్వగ్రామం పెదపరిమి గ్రామంలో జరిగిన శ్రీ షిర్డీ సాయినాథ దేవాలయం 9వ వార్షికోత్సం సందర్భంగా కుటుంబ సమేతంగా సాయినాథుని దర్శించుకుని వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య ప్రత్యేక పూజలు చేసిన పెదకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ దంపతులు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ, ప్రసాదాలను స్వీకరించిన ఎమ్మెల్యే దంపతులు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి రూ. 25వేలు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

క్రైం కౌంటర్ కారంపూడి ప్రతినిధి రోడ్డు ప్రమాదంలో కారంపూడికి చెందిన నెమలికంటి.రామాంజి మృతి చెందిన కుటుంబానికి రూ. 25వేలు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆర్థిక సాయం అందించారు. మంగళవారం రాత్రి తెలంగాణ వాడపల్లి నుండి కారంపూడి వస్తుండగా వేపకంపల్లి శివారులో ఆగి ఉన్న వరిగడ్డి ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తమ నాయకులతో మృతి చెందిన కుటుంబానికి బుధవారం ఆర్థిక సాయాన్ని అందజేయించారు . అనంతరం విద్యార్థి చదువులకు అయ్యే ఖర్చును బారాయిస్తాము అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందంటు భరోసా కల్పించారు. వారికి అన్ని విధాలుగా కారంపూడి మండల నాయకులు ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ. సురేష్ యాదవ్, మునుగోటి సత్యం, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, ఎస్ పి ఆర్ కృష్ణ, కొండపల్లి సీతరామయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కూల్ బస్సులు ఆకస్మిక తనిఖీ చేసిన మాచర్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేషురెడ్డి

క్రైం కౌంటర్ కారంపూడి విద్యార్థుల భద్రతే లక్ష్యంగా కారంపూడిలోని ప్రైవేట్ పాఠశాలలో రవాణా శాఖ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్ ఆదేశాల మేరకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (వీఎ×) శేషురెడ్డి పలు స్కూల్ బస్సులను నిశితంగా పరిశీలించారు. ప్రధానంగా బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఎమర్జెన్సీ డోర్లు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, వీఎల్‌టీడీ మరియు పానిక్ బటన్ల పనితీరును తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని బస్సులకు నోటీసులు జారీ చేస్తూ, వారం రోజుల్లోగా లోపాలను సరిచేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవీఐ హెచ్చరించారు. విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడేది లేదని, ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

కాంగ్రెస్ మద్దతు విజయ్‌కేనా?.. కె.సి.వేణుగోపాల్ ఏం చెప్పారంటే..

మే 06 క్రైమ్ కౌంటర్ న్యూస్): చెన్నై: తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత విజయ్‌కు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు సమాచారం. తమిళనాడులో లౌకిక ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (టీఎన్‌సీసీ)కి ఉందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ స్పష్టం చేశారు. విజయ్ మద్దతు కోరుతూ కాంగ్రెస్‌ను సంప్రదించారని, ఈ అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ అగ్రనేతలు మంగళవారం నాడు భేటీ అయినట్లు కె.సి. వేణుగోపాల్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో తనతోపాటు రాహుల్ గాంధీ, తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ సహా పలువురు నేతలు సమావేశమైనట్లు ఆయన వెల్లడించారు. తమిళనాడు ప్రభుత్వాన్ని బీజేపీ లేదా దాని అనుబంధ సంస్థలు నడపాలని కాంగ్రెస్ పార్టీ కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఎన్నికల తీర్పును, రాష్ట్ర ప్రజల మనోభావాలను గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని విజయ్ అభ్యర్థనపై తుది నిర్ణయం తీసుకోవాలని టీఎన్‌సీసీని కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశించినట్లు కె.సి. వేణుగోపాల్ పేర్కొన్నారు. కాగా, తమిళనాడులో మొత్తం 234 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 108 స్థానాలను టీవీకే పార్టీ గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ ఐదు స్థానాలు కైవసం చేసుకుంది. డీఎంకే 59 సీట్లు, ఏఐఏడీఎంకే 47 సీట్లు సాధించాయి. ఇతర చిన్న పార్టీలు మరికొన్ని స్థానాలు గెలుచుకున్నాయి.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

APTEL/25/A2843

క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

ప్రకాశం | సంపుటి : 02 | సంచిక : 158 | గురువారం 07- 05 - 2026 | పేజీలు : 4 | వెల. 2

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయి... విద్యా కమిటీ చైర్మన్.

క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా....కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయి... విద్యా కమిటీ చైర్మన్. పటాన్ నాగూర్ ఖాన్ మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణులైన వారితో మార్కాపురం పట్టణంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుండి నాలుగు మాడవీధుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పటాన్ నాగర్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఫలితాలు మంచిగా వస్తాయని ఇటీవల విడుదలైన విడుదలైన ఫలితాలు ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు. అలాగే స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు....

టిడిపి కార్యాలయం భూమిపూజలో పాల్గొన్న ఇంటూరి

ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయానికి నూతనభవనాన్ని ఓల్డ్ బైపాస్ పక్కన భాగ్యనగర్ లో నిర్మించబోతున్నారు. దానికి సంబంధించిన భూమిపూజ కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రివర్యులు డోలాబాల వీరాంజనేయ స్వామి , ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి , రాష్ట్ర మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ , ఇతర ముఖ్యనేతలతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు.

నంద్యాలలో టీడీపీ జిల్లా కార్యాలయానికి భూమిపూజ

క్రైం కౌంటర్ న్యూస్,మే 06 నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డ్‌లో తెలుగుదేశం పార్టీ జిల్లా నూతన కార్యాలయ భవన నిర్మాణానికి ఘనంగా భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి తదితరులు పాల్గొన్నారు. సర్వమత ప్రార్థనలతో ప్రారంభమైన ఈ వేడుకలో పార్టీ బలోపేతానికి ఇది కీలకమని నేతలు పేర్కొన్నారు. రెండు అంతస్తుల్లో 16,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ భవనంలో మీటింగ్ హాల్స్, గ్రీవెన్స్ హాల్, వసతి సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.

మహానాడు - భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యేఇంటూరి

నెల్లూరు కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రతిఏటా ఘనంగా జరుపుకునే మహానాడు – 2026 పండు ఈనెల 27,28,29 తేదీల్లో నెల్లూరు జిల్లా కొడవలూరు మండలంలో, జాతీయ రహదారి పక్కన కిసాన్ సెజ్ ప్రాంగణంలో జరగబోతోంది. మహానాడు వేదిక, ఇతర పనులకు సంబంధించిన భూమిపూజ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలోనెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు బీద రవిచంద్ర , ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , మంత్రి నారాయణ సహచర శాసనసభ్యులతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ నాయకులంతా ఒకరినొకరు సమన్వయం చేసుకుంటూ ఐకమత్యంతో, మహానాడును దిగ్విజయంగా నిర్వహిస్తామని వెల్లడించారు. కందుకూరు నియోజకవర్గం నుంచి వేలసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేస్తామని చెప్పారు.

చిన్నారులు కూచిపూడి ప్రదర్శన

ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,శ్రీ విజ్ఞేశ్వర కూచిపూడి నాట్యాలయం కనిగిరి ఒంగోలు బ్రాంచ్ కి చెందిన చిన్నారులు కూచిపూడి లో చక్కటి ప్రతిభను చూపుతున్నారు. మన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలాశ్లోకాలు తో పఠనం చేస్తూ కూచిపూడి నాట్యాన్ని నేర్చుకుంటూ అందరికీ ఆదర్శంగా తెలుస్తున్నారు. ఒంగోలుకు చెందిన నలమాలపు రిషిక రెడ్డిరామావత్ స్పందన రమావత్ దీపిక పి జోష్ కే బిల్యనాథ్ వై యామిని మరియు తేజస్విని శ్రీశైల దేవస్థానం ప్రాంగణంలో కి చెందిన చిన్నారులు శ్రీశైల దేవస్థానంలో చక్కటి ప్రతిభను కనబరిచారు. శ్రీశైలం దేవస్థానం ప్రాంగణంలో జరిగిన కూచిపూడి కళారాధనలో భాగంగా ఒంగోలు కనిగిరి బ్రాంచ్ కి చెందిన చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకున్న మొదటిసారిగా దేవస్థాన శ్రీశైలం మాడవీధుల్లో అత్యంత అలరించారు. నాటి గురువు కే లక్ష్మి శిక్షణలు చాలా తక్కువ సమయంలోనే గజ్జ పూజ జరుపుకొని కూచిపూడి నాట్య ప్రదర్శనకు సిద్ధమై శ్రీశైల దేవస్థాన ప్రాంగణంలో ప్రదర్శిని చేసి అందరి మన్నలను పొందారు పొందారు ..శ్రీశైల దేవస్థానంలో నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా శ్రీ విజ్ఞేశ్వర కూచిపూడి నాట్యలయం కనిగిరి కి చెందిన చిన్నారులు కూచిపూడి ప్రదర్శన చేశారు నాటి గురువు కే లక్ష్మీ ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆదరించాయి. గరుడ గమన పుష్పాంజలి పౌర్ణమి సంయుక్త హస్తాలు.. శ్లోకాలు వేదికపై పట్టించారు. శ్రీశైల దేవస్థానంలో ఇంతటి అవకాశం మాకు రావడం చాలా సంతోషమని నాట్య గురువు కే లక్ష్మీ అన్నారు. మాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన దేవాలయ అధికారులకు వారు కృతజ్ఞతలను తెలిపారు. కూచిపూడి నాట్యాన్ని పలువురు తిలకించారు. కళావేదికపై జరిగిన కూచిపూడి నాట్య వైభవం అందర్నీ అలరించింది. కూచిపూడి నాట్యాన్ని ప్రోత్సహించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. శ్రీశైల దేవస్థానంలో కలలకు సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు అని చిన్నారులకు రూము వసతి భోజన వసతి ఏర్పాటు చేశారని దైవదర్శనం కల్పించార ని అన్నారు.శ్రీశైల దేవస్థానం ప్రాంగణంలో కనిగిరి కి చెందిన శ్రీ విజ్ఞేశ్వర కూచిపూడి నాట్యాల చిన్నారుల నాట్య ప్రదర్శన లో పాల్గొన్న చిన్నారులు. కే సాన్విక. జి నిత్య సహస్ర జి కౌశిక జి శృతిక శ్రీరామజశ్విత వెంకట ఛాన్వితఎం దేవర్షిని వై సాయి నిత్యశ్రీ రెడ్డి జై కార్తిక కే బిల్వ నాథ్ .. బి హిమజ అనన్య.ఏ నైషిత స్వస్తిక శ్రీ జి సాన్వి శ్రీ. ఎం పర్ణిక.. టీ భవిష్య రెడ్డి. సుహేనా రెడ్డి.... ఐ అశ్వ నందన నాట్య ప్రదర్శన చేశారు శ్రీశైలం కళావేదికపై పరమేశ్వరుని సన్నిధిలో నాట్య ప్రదర్శన చేశారు. నాట్య గురువు. కె. లక్ష్మి.. శిక్షణ లో విఘ్నేశ్వర కూచిపూడి నాట్య లయం కనిగిరి. బ్రాంచ్ చిన్నారులు . ప్రతిభ చూపినారు.

వన్ మంత్, వన్ విలేజ్ ఫోర్ విజిట్, కార్యక్రమానికి శ్రీకారం... తాసిల్దార్ చిరంజీవి వెల్లడి...

క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా...జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మార్కాపురం మండల వ్యాప్తంగా ఒక నెలలో ఒక విలేజ్ లో నాలుగు రెవెన్యూ సదస్సులు నిర్వహించి గ్రామంలో ఉన్న ప్రతి రెవెన్యూ సమస్యకు పరిష్కరించే దిశగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మండల తాసిల్దార్ చిరంజీవి వెల్లడించారు. అందులో భాగంగా నరసింహపురం గ్రామాన్ని ఈనెల సెలెక్ట్ చేసినట్లు తెలుపుతూ, అదేవిధంగా మండలంలో ఉన్న ప్రతి విలేజ్ ఈ కార్యక్రమంలో భాగంగా, ఒక నెలలో, ఒక విలేజ్, నాలుగు విజిట్ల ద్వారా సదస్సులు నిర్వహించి, సమస్యలను పరిష్కరించే దిశగా, ప్రజలకు అవగాహన చేపట్టడం ద్వారా గ్రామస్థాయిలోనే వారి వారి సమస్యలకు పరిష్కారం అందించే విధంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.....

గోదారి-కావేరి అనుసంధానంపై ఎల్లుండి భేటీ

క్రైం కౌంటర్ న్యూస్,మే 06 : గోదావరి – కావేరి అనుసంధాన పథకంపై జాతీయ జలాల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) ఆధ్వర్యంలో మరోసారి సమీక్ష జరుగనుంది. వాస్తవానికి ఈ నెల 8వ తేదీన (శుక్రవారం) ఈ సమావేశం నిర్వహించాలని భావించారు. తర్వాత 19వ తేదీకి వాయిదా వేశారు. కానీ 8వ తేదీనే సమీక్షిస్తామంటూ ఎన్‌డబ్ల్యూడీఏ మంగళవారం నాడు రాష్ట్రాలకు రం పంపింది. గోదావరి–కావేరి అనుసంధాన పథకాన్ని తమ భూభాగం నుంచే కొనసాగించాలని తెలంగాణ పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్ మీదుగా కావేరి వరకు తీసుకెళ్లాలని ప్రతిపాదిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి తరలించేందుకు ప్రతిబంధకాలు ఉన్నందున సమ్మక్క సారలమ్మ పథకం నుంచి గోదావరి జలాలను ఎత్తిపోయాలని సూచిస్తోంది. ఇచ్చంపల్లి వద్ద గోదావరి మిగులు జలాలు అందుబాటులో లేవని నిపుణులు ధ్రువీకరిస్తున్న నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ వాడుకోని 147 టీఎంసీల జలాలను ఈ అనుసంధాన పథకానికి వినియోగించుకోవాలని అంటోంది. ఎన్‌డబ్ల్యూడీఏ కూడా ఈ సూచనతో ఏకీభవిస్తోంది. అయితే తమ వాటా 147 టీఎంసీలను వాడుకుంటామని.. తాము కూడా సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తున్నామని ఛత్తీస్‌గఢ్ చెబుతోంది. తమ వాటా జలాలపై ఎవరికి హక్కు లేదంటోంది. అయితే తెలంగాణ భూభాగం నుంచి గోదావరి–కావేరి అనుసంధాన పథకాన్ని అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఆమోదించడం లేదు. పోలవరం నుంచి తరలించాలని స్పష్టం చేస్తోంది. వాస్తవానికి ధవళేశ్వరం నుంచి కావేరికి అనుసంధానం చేయాలన్న ప్రతిపాదనలు గతంలో వచ్చినందున దానిని పరిగణనలోకి తీసుకోవాలని ఎన్‌డబ్ల్యూడీఏను కోరుతోంది.

ఎన్‌డబ్ల్యూడీఏ ఇన్వెస్టిగేషన్ డివిజన్ రాజమండ్రిలో!

8వ తేదీన జరిగే సమావేశంలో రాజమహేంద్రవరంలో ఎన్‌డబ్ల్యూడీఏ ఇన్వెస్టిగేషన్ డివిజన్ ప్రధాన కార్యాలయం ఏర్పాటుపై నిర్ణయం తీసుకోనున్నారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) ప్రధాన కార్యాలయాన్ని ఇప్పటికే ఇక్కడకు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే.

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఘనంగా తొలి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో (అటోనమస్) తొలి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల జీవితంలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిన ఈ వేడుకలో పీజీ పట్టభద్రులకు డిగ్రీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. గ్రాడ్యుయేషన్ గౌన్లలో మెరిసిపోయిన విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య కళాశాల ఆవరణలో సందడి చేశారు. ఈ

కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రులకు డిగ్రీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విద్య అనేది ఉద్యోగానికి మాత్రమే కాదు... వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తి" అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో అత్యాధునిక ల్యాబ్‌లు, డిజిటల్ క్లాస్‌రూమ్స్, ఇండస్ట్రీ ఓరియెంటెడ్ ట్రైనింగ్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మెరుగైన ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

యువత సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక విలువలను అలవరచుకొని సమాజానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ కె. రామయ్య ఆశయాలను స్మరించుకుంటూ ఈ తొలి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఆయనకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించగా సభలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రవి కుమార్ పట్టభద్రులతో గ్రాడ్యుయేషన్ ప్రతిజ్ఞ చేయించారు. "సమాజ శ్రేయస్సు కోసం మా విద్యను వినియోగిస్తాం" అంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం మొత్తం అత్యంత క్రమబద్ధంగా, హుందాగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి. హరిబాబు, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ షేక్ దస్తగిరి, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొని పట్టభద్రులను అభినందించారు. అన్ని విభాగాల సిబ్బంది సమిష్టి కృషితో వేడుక విజయవంతమైంది.

అనంతరం కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన విందు భోజనం అందరినీ ఆకట్టుకుంది. తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులు ఫోటోలు దిగుతూ జీవితాంతం గుర్తుండిపోయే మధుర క్షణాలను ఆస్వాదించారు. కళాశాల ప్రాంగణం మొత్తం ఆనందోత్సాహాలతో కళకళలాడింది.

సింగిల్ జడ్జి ఉత్తర్వులు నిలుపుదల చేయలేం

ఉత్తర్వుల్లోని ఆ అంశాన్ని పట్టించుకోవద్దు
సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌కు ధర్మాసనం ఆదేశం
అహ్మద్‌బాబు అప్పీల్‌పై హైకోర్టు ధర్మాసనం విచారణ

క్రైం కౌంటర్ న్యూస్,మే 06 ఐఏఎస్ అధికారి అహ్మద్‌బాబు శాఖాధిపతిగా ఉన్న వాణిజ్య పన్నుల శాఖ, ఇతర శాఖల్లో ఏదీ సవ్యంగా లేనట్లు కనిపిస్తోందని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులో చేసిన అబ్జర్వేషన్‌ను పట్టించుకోకుండా ఉద్యోగుల సంఘం ఇచ్చిన వినతిపై తగిన నిర్ణయం తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌ను హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులను పాక్షికంగా సవరించింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే విధించాలన్న అహ్మద్‌బాబు అభ్యర్థనను తోసిపుచ్చింది. అహ్మద్‌బాబు దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణను జూలైకి వాయిదా వేసింది. ఈమేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసాగిల్, జస్టిస్ ఎన్.జయసూర్యతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు ఇచ్చింది. పన్ను వసూళ్లలో అక్రమాలకు పాల్పడ్డారని, ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వకుండా వేధిస్తున్న చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్(సీసీఎస్‌టీ) అహ్మద్‌బాబుపై చర్యలు తీసుకొనేలా కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌ను ఆదేశించాలని కోరుతూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.రమేశ్‌కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇటీవల విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ జడ్జి... ఐఏఎస్ అధికారి అహ్మద్‌బాబు శాఖాధిపతిగా ఉన్న రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ, ఇతర శాఖల్లో ఏదీ సవ్యంగా లేనట్లు కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు.

రైతు గోస - ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే చంద్రశేఖర్ , ఆగ్రహం

క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా... యర్రగొండపాలెం మండలంలోని వై.కొత్తపల్లి గ్రామంలో గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా రైతులతో కలిసి నిరసన కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర లేకపోతే రైతులు అప్పుల పాలుకాక ఏమవుతారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో రైతులకు కొండంత ఆశలు చూపి, అధికారంలోకి వచ్చాక వారిని విస్మరించడం దారుణమని ధ్వజమెత్తారు. రైతు సంక్షేమం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు, స్థానిక కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు...

పాస్టర్ల ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల రద్దుకు ఆదేశించండి

క్రైం కౌంటర్ న్యూస్,మే 06 క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్న పాస్టర్ల ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేసేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయాలని వ్యాజ్యంలో ప్రతివాదులుగా ఉన్నతాధికారులకు, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లా కలెక్టర్లకు నోటీసులు జారీ చేసింది. విచారణను జూలై 6కి వాయిదా వేసింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పాస్టర్లుగా పనిచేస్తూ ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు పొందినవారి సర్టిఫికెట్లు రద్దు చేసేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ షెడ్యూల్డ్‌కులాల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్దిరెడ్డి ప్రసన్నకుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బాప్తిజం తీసుకున్నవారి పేర్లను నమోదు చేసేందుకు వీలుగా చర్చిలవద్ద రిజిస్టర్లు నిర్వహించేలా ఆదేశాలు ఇ వ్వాలని కోరారు. ఈవ్యాజ్యం మంగళవారం విచారణకు రా గా పిటిషనర్ తరఫున నర్రా శ్రీనివాస్ వాదనలు వినిపించారు. చింతాడ ఆనంద్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రకా రం పాస్టర్లు ఎస్సీ సర్టిఫికెట్లు కలిగి ఉండడానికి వీల్లేదన్నారు.

సొంతూరికి చందు మృతదేహం

క్రైం కౌంటర్ న్యూస్,మే 06 అమెరికాలో ఆత్మహత్య చేసుకున్న కర్నూలు యువకుడు ఇరగనబోయిన చందు(26) మృతదేహం సొంతూరుకు చేరుకుంది. నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలంలోని స్వగ్రామమైన వీరారెడ్డిపల్లెలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఇరగనబోయిన కేశవ కుమారుడు చందు అమెరికా, షికాగోలోని డీపాల్ వర్సిటీలో ఎంఎస్ పూర్తి చేశాడు. గత కొన్ని నెలలుగా అమెరికాలో నెలకొన్న పరిస్థితుల వల్ల తనకు ఉద్యోగం రాదన్న అభద్రత, కుటుంబానికి భారమవుతానేమోనన్న ఆందోళనతో గత నెల 28న తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది తెలిసిన వెంటనే మంత్రి లోకేశ్ స్పందించారు. కుటుంబం సభ్యులను ఓదార్చి మృతదేహాన్ని వీలైనంత త్వరగా సొంతూరుకు తీసుకొని రావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, తానా 'టీం స్క్వేర్' ప్రతినిధులతో మాట్లాడి మృతదేహం స్వగ్రామానికి రావడానికి కృషి చేశారు.

అక్కడ దశాబ్దాలుగా రామాలయం

క్రైం కౌంటర్ న్యూస్,మే 06 పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో రామాలయం నిర్మాణాన్ని అడ్డుకొనేందుకు ప్రయత్నిస్తున్న వారికి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. రామాలయం నిర్మాణానికి జిల్లా కలెక్టర్ నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) జారీ చేయడం, తదనుగుణంగా నగర పంచాయతీ కమిషనర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ పెదపేటకు చెందిన వంగా జ్యోత్స్న మరో ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు కొట్టివేసింది. విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రామాలయం నిర్మించ తలపెట్టిన స్థలం విషయంలో వివాదం ఎక్కడుందని పిటిషనర్లను ప్రశ్నించింది. రెవెన్యూ రికార్డులు, ఆధారాలను పరిశీలిస్తే ఎనిమిది దశాబ్దాలకు పైగా అక్కడ రామాలయం ఉన్నట్లు స్పష్టమౌతోందని పేర్కొంది. రెవెన్యూ రికార్డుల్లో సంబంధిత భూమిని ప్రభుత్వ పోరంబోకుగా, పట్టాదార్ కాలమ్‌లో గుడికి చెందినదిగా పేర్కొన్నారని తెలిపింది. స్థలానికి ఆనుకుని ఉన్న మరో భూమికి సంబంధించిన ఇన్‌కంబరెన్స్ సర్టిఫికెట్‌ను పరిశీలిస్తే ఉత్తరం వైపు హద్దు రామాలయం ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపింది. ఈ నేపథ్యంలో అక్కడ రామాలయం ఉన్నట్లు స్పష్టమౌతోందని తేల్చి చెప్పింది. తహసీల్దార్, ఆర్డీవో నివేదికలు, రెవెన్యూ రికార్డులు పరిశీలించిన తర్వాతే రామాలయం నిర్మాణానికి కలెక్టర్ ఎన్‌వోసీ జారీ చేశారని తెలిపింది. గత 80ఏళ్లుగా రామాలయం ఉన్న స్థలంలోనే నిర్మాణం చేపడుతున్నారని, దానిని ఆక్రమణగా పరిగణించలేమని పేర్కొంది. ఈ నేపథ్యంలో వాజ్యాన్ని కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. ఈమేరకు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఉత్తర్వులిచ్చారు. కాగా, ప్రభుత్వ భూమిలో మతపరమైన నిర్మాణం జరపడం సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమని పిటిషనర్ జ్యోత్స్నతరఫు న్యాయవాది జడశ్రవణ్‌కుమార్ వాదనలు వినిపించారు.

నోరు మెదపని అనంతబాబు!

ఎన్నిసార్లు అడిగినా తనకేమీ తెలియదనే సమాధానం
సాక్షుల బెదిరింపు కేసులో కస్టడీకి తీసుకున్న పోలీసులు
రాత్రి 11 గంటల వరకూ కొనసాగిన విచారణ

క్రైం కౌంటర్ న్యూస్,మే 06 'మీరు ఎన్నిసార్లు అడిగినా.. ఎంత ఒత్తిడి చేసినా ఒక్కటే సమాధానం. నాకేమీ తెలియదు. నాకు అసలు సంబంధమే లేదు. ఈ కేసులో కావాలని నన్ను ఇరికించారు. అంతకుమించి నేనేమీ చెప్పలేను." ఇదీ వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు పోలీసు విచారణలో ఇచ్చిన సమాధానం. దళిత యువకుడు, కారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షులను ప్రలోభపెట్టి, బెదిరించిన కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అనంతబాబును పోలీసులు మంగళవారం తమ కస్టడీలోకి తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయన్ను ఒకరోజు పాటు విచారించనున్నారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు అనంతబాబును కాకినాడ సర్పవరం పోలీసుస్టేషన్ వద్ద ఉన్న రూరల్ క్రైమ్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అక్కడ పోలీసు భద్రత మధ్య ఆయన్ను విచారించారు. కేసు దర్యాప్తు అధికారి, తుని రూరల్ సీఐ చెన్నకేశవరావుతో పాటు ఇద్దరు సీఐలు, ఇతర సిబ్బంది ఈ విచారణలో పాల్గొన్నారు. రెండున్నర గంటలకు ఒకసారి చొప్పున విడతల వారీగా ఈ విచారణ సాగింది.

గతంలో వేసిన 30 ప్రశ్నలకు అదనంగా మరో 20 ప్రశ్నలు జోడించి, మొత్తంగా 50 ప్రశ్నలతో జాబితా సిద్ధం చేశారు. "సాక్షుల బెదిరింపు, ప్రలోభపెట్టడం అనే ఆలోచన ఎలా వచ్చింది?, ఈ సలహా ఎవరిచ్చారు? ఆ సమయంలో ఎవరెవరితో ఫోన్‌లో మాట్లాడారు?, వైసీపీ నేత కడియాల చిన్నబాబు(ఏ2), కడియాల సతీశ్ (ఏ3), మాగంటి రాంబాబు (ఏ4), చక్కపల్లి శ్రీనివాసరావు (ఏ5)లతో మీకున్న సంబంధం ఏమిటి?, ఇంకా ఎంతమందిని బెదిరించాలని అనుకున్నారు?, ఈ కుట్ర వెనుక ఎవరెవరి పాత్ర ఎంత?, గతనెలలో మిమ్మల్ని పోలీసులు అరెస్టు చేసేందుకు శ్రీరామ్‌నగర్ శంకర్ టవర్స్‌లోని మీ అపార్ట్‌మెంట్‌కు వచ్చినప్పుడు ఎలా తప్పించుకోగలిగారు?, మీకు ముందస్తు సమాచారం ఇచ్చింది ఎవరు? ఆ రోజు అక్కడ దొరికిన రూ.12లక్షలు ఎవరివి? ఎవరి కోసం అంత డబ్బు అక్కడ ఉంచారు?, ఆ డబ్బు ఎక్కడిది?"... ఇలా అనేక ప్రశ్నలను పోలీసులు సంధించారు. రాత్రి 11 గంటల వరకూ విచారణ కొనసాగింది. ఈ ఒక్కరోజు విచారణకు అనంతబాబు సహకరించపోతే కస్టడీ పొడిగించాలని కోర్టును కోరతామని దర్యాప్తు అధికారి తెలిపారు. డ్రైవర్ హత్యకేసుకు సంబంధించి అనంతబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై రాజమహేంద్రవరం ప్రత్యేక కోర్టులో ఇప్పటికే వాదోపవాదనలు పూర్తయ్యాయి. ఈ కేసులో కోర్టు బుధవారం తీర్పు చెప్పనుంది.

క్యాట్ ఉత్తర్వులను సస్పెండ్ చేసిన ధర్మాసనం

ఈ విషయంలో లోతైన విచారణ అవసరమని వ్యాఖ్య

తదుపరి విచారణ ఆగస్టు 29కి వాయిదా

క్రైం కౌంటర్ న్యూస్,మే 06 ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీకి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేసి, తక్షణం విధుల్లోకి తీసుకొని, పోస్టింగ్ ఇవ్వాలని గత ఏడాది ఆగస్టు 29న క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను ధర్మాసనం నిలుపుదల చేసింది. తదుపరి విచారణ తేదీ వరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై లోతైన విచారణ అవసరమని అభిప్రాయపడింది. క్యాట్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఆగస్టు 29కి వాయిదా వేసింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ తుహిన్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ముంబై సినీనటి కాదంబరి జత్వానీ అక్రమ అరెస్ట్, అధికార దుర్వినియోగం, తదితర కారణాలతో ఐపీఎస్ అధికారి విశాల్ గున్నిని రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్‌లో ఉంచిన విషయం తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ విశాల్ గున్ని క్యాట్‌ను ఆశ్రయించారు. సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేసి, విధుల్లోకి తీసుకొని పోస్టింగ్ ఇవ్వాలని, ఆయనకు రావాల్సిన అన్ని ప్రయోజనాలు కల్పించాలని క్యాట్ ఉత్తర్వులు ఇచ్చింది. క్యాట్ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర సీఎస్, డీజీపీ గత ఏడాది అక్టోబరులో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ మంగళవారం విచారణకు రాగా రాష్ట్ర సీఎస్, డీజీపీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ... సినీనటి జత్వాని, కుటుంబ సభ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే పక్క రాష్ట్రానికి వెళ్లి అరెస్ట్‌కు ప్రణాళిక రచించారని, విధి నిర్వహణలో తీవ్ర దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని వివరించారు.

సస్పెన్షన్ ఉత్తర్వుల చెల్లుబాటు విషయానికే క్యాట్ పరిమితం కాకుండా, క్రిమినల్ కేసు విచారణ అంశాల్లోకి వెళ్లిందన్నారు. కాలపరిమితి ముగియకముందే సస్పెన్షన్ ఉత్తర్వులను క్యాట్ రద్దు చేసిందని, దీంతో విచారణలో ముందుకు వెళ్లలేకపోయామన్నారు. క్యాట్ ఉత్తర్వుల అమలును నిలుపుదల చేయాలని కోరారు. విశాల్ గున్ని తరఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పిటిషనర్ వేరే రాష్ట్రానికి వెళ్లి, అక్కడి పోలీసులతో సంప్రదింపులు జరిపారు తప్ప, అరెస్ట్ ప్రక్రియలో పాల్గొనలేదన్నారు. 2024లో సస్పెండ్ చేశారని, ఆ ఉత్తర్వుల గరిష్ఠ కాలపరిమితి ఏడాది మాత్రమేనని చెప్పారు. ఇప్పటివరకు విచారణాధికారిని నియమించలేదన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తరువాతే క్యాట్ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. వీటిలో జోక్యం చేసుకోవద్దని కోరారు. ఇరువైపుల వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వ్యాజ్యంపై లోతైన విచారణ అవసరమని అభిప్రాయపడింది. క్యాట్ ఉత్తర్వుల అమలును తదుపరి విచారణ వరకు సస్పెండ్ చేసింది.

అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

రూ.19.70 లక్షల నగదు స్వాధీనం

బ్యాంకు ఖాతాల్లోని రూ.18.20 లక్షలు ఫ్రీజ్

పరారీలో కీలక నిందితుడు, మరొకరు

స్థానికుల పేరుతో బ్యాంకు ఖాతాలు

లావాదేవీల కోసం ఇతరుల పేరుతో సిమ్ కార్డులు

కారు, నాలుగు బైక్స్, ఇతర సామగ్రి సీజ్

క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళితే కఠిన చర్యలు: అనంతపురం ఎస్పీ

క్రైం కౌంటర్ న్యూస్,మే 06 అనంతపురం జిల్లా పోలీసులు ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు చేశారు. ఫిలిప్పీన్స్ కేంద్రంగా ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాలోని 10 మంది సభ్యులను అరెస్టు చేశారు. ఫిలిప్పీన్స్‌లో ఉంటున్న బెట్టింగ్ ముఠా కింగ్ పిన్ శివ, కర్ణాటకకు చెందిన సచిన్ పరారీలో ఉన్నారు. ఈ కేసు వివరాలను అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్న శివ ఫిలిప్పీన్స్‌లో ఉంటూ తొమ్మిది మందితో కలిసి అంతర్జాతీయ నిషేధిత ఆన్‌లైన్ గేమింగ్ నిర్వహిస్తున్నాడు. ఫిలిప్పీన్స్‌లోని మాకాటి మెట్రో మనిలా అనే ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నాడు. నిషేధిత డ్రీమ్ ప్లే-1 యాప్ ద్వారా మూడేళ్లుగా ఆన్‌లైన్‌లో క్యాసినో, రోలెంట్, డ్రాగన్, మోనోపోలో, క్రికెట్ బెట్టింగ్, ఇతర నిషేధిత గేమ్స్ ఆడిస్తున్నాడు. ఈ క్రమంలో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందిన తలారి మధు(33)తో శివకు పరిచయమైంది. క్రికెట్ బెట్టింగ్‌కు సహకరిస్తే వచ్చే ఆదాయంలో 40 శాతం ఇస్తానని మధుకు ఎరవేశాడు. డబ్బుకు ఆశపడిన మధు, కళ్యాణదుర్గానికి చెందిన వేపరాళ్ల మహమ్మద్, షేక్ బాబ్జాన్, షేక్ రోషన్ వలీ, మాకొడికి శ్రీనివాసులు, తిమ్మయ్యను ఏజెంట్లుగా పెట్టుకున్నాడు. ఏలూరు జిల్లాకు చెందిన పవన్‌కుమార్, తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాకు చెందిన కిరణ్, జగిత్యాల జిల్లాకు చెందిన ప్రశాంత్, విజయవాడకు చెందిన మణికంఠ రాజు వీరికి జతకలిశారు. తలారి మధు ఫిలిప్పీన్స్‌లో ఉంటున్న శివకు టచ్‌లో ఉంటూ, ఈ ముఠాలో కీలకంగా వ్యవహరించాడు. డ్రీమ్ ప్లే-1 యాప్ ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తూ వచ్చారు.

పాస్‌బుక్ ఉంటే రూ.10 వేలు

బెట్టింగ్ లావాదేవీల కోసం సుమారు 70 మంది స్థానికుల చేత తలారి మధు బ్యాంకు ఖాతాలను తెరిపించాడు. వివిధ బ్యాంకుల పాస్ బుక్స్‌ను సిద్ధం చేసుకున్నాడు. పాస్ బుక్ ఉన్న ఒక్కొక్కరికి రూ.10 వేలు ఇచ్చాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ లావాదేవీలన్నీ ఫోన్ పే ద్వారా నిర్వహించారు. ఫోన్ పే లావాదేవీల కోసం ఇతరుల పేరిట సిమ్‌కార్డులు తీసుకుని, వాటిని ఢిల్లీలోని తోటి ముఠా సభ్యులకు కార్గో జీన్స్ ప్యాంట్ల పార్సిళ్లలో చేరవేశాడు. వాటిని అక్కడి నుంచి ఫిలిప్పీన్స్‌కు చేరవేశారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల నేపథ్యంలో బెట్టింగ్ నియంత్రణకు జిల్లా ఎస్పీ జగదీష్ చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, సీఐలు హరినాథ్, వెంకటరమణ, పలువురు ఎస్ఐలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం ఈ నెల 4వ తేదీన కళ్యాణదుర్గం పట్టణంలోని సిద్ధపవంక వీధిలోని ఓ ఇంటిపై దాడులు నిర్వహించి బెట్టింగ్ ముఠాలోని తలారి మధు సహా పదిమందిని అదుపులోకి తీసుకుంది. వారి నుంచి రూ.19.70 లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. బెట్టింగ్ లావాదేవీలకు వినియోగిస్తున్న 49 మంది బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.18.20 లక్షల నగదును ఫ్రీజ్ చేయించింది. నిందితులకు చెందిన ఒక కారు, నాలుగు బైక్స్, 15 సెల్‌ఫోన్లు, 15 సిమ్స్, మూడు ల్యాప్‌ట?్యపలు, ఒక ట్యాబ్, 13 ఏటీఎం కార్డులు, నాలుగు చెక్‌బుక్స్, పలు పెన్‌డ్రైవ్‌లు, పవర్ బ్యాంక్‌లు, బ్లూటూత్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువు సుమారు రూ. 60 లక్షలు ఉంటుందని ఎస్పీ జగదీష్ తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

అజెండాలో ఈ-ఆఫీస్ నిర్వహణ,ఫైళ్ల పరిష్కారం, పీజీఆర్ఎస్

క్రైం కౌంటర్ న్యూస్,మే 06 జిల్లా కలెక్టర్ల సదస్సుకు ప్రభుత్వం మరోసారి శ్రీకారం చుట్టింది. ఈ నెల 7-8 తేదీల్లో సచివాలయం కేంద్రంగా ఈ సదస్సు నిర్వహించనుంది. జిల్లాల అభివృద్ధి, పాలనా వ్యవహారాల్లో మెరుగైన నిర్వహణ తదితర అంశాలపై కీలక చర్చ జరగనుంది. పాలన, అభివృద్ధిలో ఉత్తమ పనితీరు చూపిన జిల్లాలకు రెవెన్యూ శాఖ ర్యాంకులు ప్రకటించనుంది. ఏయే కారణాలతో ఆయా జిల్లాలకు ఉత్తమ ర్యాంకులు వచ్చాయి?. ఆయా జిల్లాలు అనుసరిచిన నూతన విధానాలు ఏమిటి అనే విషయంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ జి. సాయిప్రసాద్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ప్రభుత్వం 'ఈ-ఆఫీస్' విధానానికి ప్రాధాన్యత ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కలెక్టర్లతో చర్చించనున్నారు. దీంతోపాటు ప్రజా ఫిర్యాదులు, ఫైళ్ల పరిష్కారం అంశాలపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. గత రెండు నెలల కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, వాటిపై ప్రజల సంతృప్తి స్థాయి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై వారి స్పందన వంటి కీలక అంశాలపైనా చర్చించనున్నారు.స్వర్ణాంధ్రతో మొదలుతొలి రోజు సదస్సులో కలెక్టర్లను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగిస్తారు. అనంతరం తొలి అజెండాగా 'స్వర్ణాంధ్ర-2047'పై చర్చిస్తారు. దీనిలో పేదరిక నిర్మూలన, జనాభా నిర్వహణ, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, లాజిస్టిక్స్, తక్కువ ధర ఇంధనం, విద్యుత్ వ్యవస్థ, స్వచ్ఛాంధ్ర, డీప్‌టెక్, ఉత్పాదకత వంటి అంశాలపై దృష్టి పెట్టనున్నారు. రెండో అంశంగా జీఎ?సడీపీని చేర్చారు. 2025-26 ఆర్థికసంవత్సరంలో సాధించిన ఫలితాలు, జిల్లాల వారీగా పురోగతి వంటి అంశాలపై చర్చించనున్నారు. దీనికి సంబంధించి ఆర్థిక శాఖ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. అనంతరం, జిల్లాల విజయగాథలపై చర్చిస్తారు. గత కలెక్టర్ల సదస్సులో ఆయా జిల్లాలు ప్రజెంట్ చేసిన విజయగాథలపై తొలుత దృష్టి పెట్టి, తర్వాత కొత్తగా అనకాపల్లి, అన్నమయ్య, చిత్తూరు, కోనసీమ, నెల్లూరు, విశాఖ, విజయనగరం జిల్లాల విజయగాథలపై చర్చించనున్నారు. అలాగే, కేంద్ర ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్) అమలుపై కలెక్టర్ల నుంచి అభిప్రాయాలు తీసుకుంటారు. ప్రజల సానుకూల స్పందనపై సమాచార శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు 2025-26 సంవత్సరంలో ప్రభుత్వ పథకాల అమలుపై ఏ జిల్లాల్లో ప్రజల స్పందన ఎలా ఉంది?. ఏ పథకంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారో తెలిపేలా ఆయన వివరిస్తారు. తొలి రోజు సదస్సులో చివరి అంశంగా పెట్టుబడుల ప్రతిపాదనలు, వాటి గ్రౌండింగ్‌పై చర్చించనున్నారు.

రెండో రోజు శాంతిభద్రతలుశాంతిభద్రతల అంశంపై రెండో రోజు కీలక చర్చ జరగనుంది. సదస్సులో తొలుత సంజీవని ప్రాజెక్టు, వేసవి ప్రణాళికలపై వైద్య, ఆరోగ్యశాఖ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. తర్వాత 'సూపర్‌సిక్స్' పథకాల అమలుపై చర్చిస్తారు. జిల్లాల అభివృద్ధి, వాటికి ర్యాంకులపై సీఎస్ సాయిప్రసాద్

వివరించనున్నారు. ఆ తర్వాత విద్యాశాఖపై చర్చిస్తారు. అనంతరం, న్యాయశాఖ అంశాలపై ప్రత్యేక చర్చ జరగనుంది. ఆ తర్వాత శాంతి భద్రతలపై చర్చ ఉంటుంది. జిల్లా కలెక్టర్ లతోపాటు ఎస్పీలు, హోంశాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, జిల్లాల వారీగా శాంతిభద్రతల నిర్వహణపై ఎస్పీలు ప్రజెంటేషన్ ఇస్తారు. చివరగా సీఎం చంద్రబాబు కలెక్టర్‌లు, ఎస్పీలకు దిశానిర్దేశం చేయనున్నారు. వీటి సంగతేంటి? కలెక్టర్ల సదస్సులో చర్చించే అజెండా కీలకం. జరిగిన అభివృద్ధి, జిల్లాల్లో పాలనా వ్యవహారాలు, రానున్నకాలంలో అనుసరించాల్సిన వ్యూహాలను దిశానిర్దేశం చేసేలా సదస్సు నిర్వహిస్తున్నారు. కానీ, 7వ విడత సమావేశాల అజెండాను పరిశీలిస్తే కొత్తదనం కనిపించడం లేదు. అంతా రోటీన్ అన్నట్లుగానే అజెండా రూపకల్పన ఉంది. నిజానికి నడి వేసవిలో కలెక్టర్ల సమావేశాలు జరుగుతున్నాయి. ఈసారి ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. కేవలం ఆరోగ్య సమస్యలేకాదు, తాగునీరు, ఇతర ఇబ్బందులు అనేకం తలత్తే అవకాశం ఉంది. ఇలాంటి కీలక అంశాన్ని వైద్య, ఆరోగ్యశాఖ అంశంగా చేర్చి కేవలం కొద్దిపాటి సమయంలో చర్చ ముగించేలా అజెండాను రూపొందించారు. వేసవిని ఎదుర్కొనే కార్యాచరణ పక్కాగా ఉండాలి. దీనిలో అనేక శాఖలు కలిసి పనిచేసే అంశాలు ఉంటాయి. గత సదస్సులలో ప్రభుత్వం కీలక నిర్ణయ తీసుకుంది. ప్రతి కలెక్టర్ గ్రామాల పర్యటనకు వెళ్లాలని, 'పల్లె నిద్ర' చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ అంశంపై రెవెన్యూశాఖ ఓ నివేదిక తయారు చేసి, ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేసి దానిలో పొందుపరచాలని సీఎం ఆదేశించారు. ఇప్పటి వరకు రెవెన్యూశాఖ నుంచి ఈ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. తాజా సదస్సులో అయినా ఈ అంశంపై చర్చిస్తారో లేదో చూడాలి.

మాస్టర్‌ప్లాన్‌కు నష్టం జరగకుండా 2023కు ముందు స్థితికి

900 ఎకరాలు వెనక్కి ఇవ్వాలని రెండు జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు

రాజధాని రైతులకు స్పష్టం చేసిన త్రిసభ్య కమిటీ

సెంటు పట్టాల పేరుతో గత ప్రభుత్వం కుట్ర

ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన 51 వేల మందికి పట్టాలు

లబ్ధిదారులకు సొంత జిల్లాల్లోనే భూములు కేటాయిస్తామన్న కమిటీ

క్రైం కౌంటర్ న్యూస్,మే 06 రాజధాని అమరావతి మాస్టర్ ప్లాన్‌నుదెబ్బతీసేలా గత ప్రభుత్వం రూపొందించిన ఆర్-5 జోన్‌ను పూర్తిగా వెనక్కి తీసుకుంటున్నట్టు త్రిసభ్య కమిటీ స్పష్టం చేసింది. రాజధాని రైతుల సమస్యలపై సీఆర్డీఏ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశం అనంతరం కమిటీ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్, పొంగూరి నారాయణ, తెనాలి శ్రావణ్‌కుమార్ సమావేశ నిర్ణయాలను మీడియాకు తెలిపారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్‌కు విఘాతం కలగకుండా ఉండేదుకు వీలుగా 2023కు ముందు స్థితికి ఆర్ 5 జోన్‌ను తీసుకువస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం రెవెన్యూ శాఖకు బదిలీ చేసిన 900 ఎకరాలను తిరిగి తీసుకుంటున్నామని, ఇప్పటికే ఎన్టీఆర్,

గుంటూరు జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కాగా లబ్ధిదారులకు వారి సొంత జిల్లాల్లోనే భూములు కేటాయిస్తామని స్పష్టం చేశారు.కీలక ప్రాంతాలను దెబ్బతీయడానికే ఆర్-5 జోన్

రాజధాని అమరావతి మాస్టర్ ప్లాన్‌ను దెబ్బతీయడమే లక్ష్యంగా గత ప్రభుత్వం 'పేదలకు భూహక్కు' పేరుతో రాజధానిలోని పలు గ్రామాల్లో సెంటు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా నవ నగర ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి కీలకంగా ఉన్న ప్రాంతాలను ఎంచుకుని ఇళ్ల పట్టాలు జారీ చేసింది. రాజధాని పరిధిలోని కురగల్లు, కృష్ణాయపట్నం, తుళ్లూరు, రాయపూడి, మందడం పరిధిలోని నాలెడ్జ్ సెంటర్లు, ఎలక్ట?్రనిక్ రీజియన్లలోని 900 ఎకరాలను రెవెన్యూ శాఖకు బదిలీ చేసింది. పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన 51 వేల మందికి సెంటు పట్టాలు ఇచ్చింది. హడావుడిగా రూ.110 కోట్లు ఖర్చు చేసి ప్లాట్లు, రోడ్లు, విద్యుత్ స్తంభాలు వేసింది. రైతులు హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్లినా పట్టించుకోకుండా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పట్టాలు జారీ చేశారు. హడావుడిగా ఇళ్లు కూడా నిర్మాణం ప్రారంభించారు. సుప్రీంకోర్టు తీర్పుతో సెంటు పట్టాల వ్యవహారానికి బ్రేక్ పడింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తాజాగా ఆర్ 5 జోన్‌పై నిర్ణయం తీసుకుంది.

సినిమా

లేటుగా వచ్చాడని ఆ స్టార్ హీరోని రోజంతా ఎండలో నిలబెట్టారు..

నటి తులసి ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మెగాస్టార్ చిరంజీవికి సంబంధించిన అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను చిరంజీవిని మనసారా "అన్నయ్య" అని పిలుస్తానని, ఆయనతో "మంత్రిగారి వియ్యంకుడు", "మగ మహారాజు" వంటి అనేక చిత్రాలలో సోదరి పాత్రలలో నటించానని తులసి తెలిపారు. ముఖ్యంగా "మగ మహారాజు" సినిమా పెద్ద హిట్ అని, అందులో సీతే రాముడి కట్నం అనే పాట ఉందని ఆమె గుర్తు చేసుకున్నారు. చిన్నప్పటి నుండి చిరంజీవి పడిన కష్టాలు, ఆయన ఎదుగుదల తనకు తెలుసని తులసి పేర్కొన్నారు. చిరంజీవి గారి వృత్తి పట్ల అంకితభావం, వ్యక్తిత్వం గురించి తులసి ఒక కీలకమైన సంఘటనను వెల్లడించారు. కోతల రాయుడు సినిమా షూటింగ్ సమయంలో, ఒక పెద్ద నిర్మాత చిరంజీవిని రోజంతా ఎండలో నిలబెట్టి శిక్షించారని ఆమె వివరించారు.చిరంజీవి ఆలస్యంగా వచ్చారనే కారణంతో, అది పాత్రకు సంబంధించినది కానప్పటికీ, ఆయన్ను సాయంత్రం వరకు ఎండలో నిలబెట్టారని తులసి తెలిపారు. చిరంజీవి ఈ సంఘటనను పూర్తిగా మరచిపోయారని, ఆయనే స్వయంగా దీనిని గుర్తుంచుకోలేదని తులసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సంఘటనను చిరంజీవి మరచిపోవడమే ఆయన పెద్దరికానికి, నిరాడంబరతకు, నిజమైన మెగాస్టార్ క్వాలిటీస్‌కు నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. ఏది మనల్ని బాధించిందో దానిని గుర్తుంచుకోకుండా ఉండటమే మంచిదని ఆమె అన్నారు. చిరంజీవి అంకితభావానికి మరో ఉదాహరణగా, మంత్రిగారి వియ్యంకుడు చిత్రంలోని సల సలా పాట చిత్రీకరణను తులసి గుర్తు చేసుకున్నారు.ఊటీలో జరిగిన ఈ పాట రిహార్సల్స్‌లో చిరంజీవి, పూర్ణిమ భాగ్యరాజ్, శుభలేఖ సుధాకర్, తులసి పాల్గొన్నారని ఆమె చెప్పారు. ఆ సమయంలో చిరంజీవి చేతికి నొప్పి ఉన్నప్పటికీ, ఊటీలోని చలిలో సాయంత్రం రెండు రోజుల పాటు రిహార్సల్స్ చేసిన తర్వాతే పాటను చిత్రీకరించారని తులసి వెల్లడించారు. ఇటువంటి అంకితభావం చాలా మందికి తెలియదని, పక్కన ఉన్నవారికే తెలుస్తుందని ఆమె అన్నారు. చిరంజీవి వంటి వ్యక్తిత్వాలు చూపిన అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని, ఏదైనా సాధించాలంటే అంతటి నిబద్ధత అవసరమని తాను నేర్చుకున్నానని తులసి అన్నారు. ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

కూల్ డ్రింక్స్‌తో చిప్స్ కాంబినేషన్ మీకూ ఇష్టమా..?

వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. దీంతో ఉపశమనం కోసం జనాలు చల్లని పానీయాల వైపు ఎక్కువగా ఆకర్షితులవుతారు. మార్కెట్లో రకరకాల చల్లని పానీయాలు అందుబాటులో ఉన్నాయి. కొందరు వాటిని తాగుతూ ఉపశమనం పొందుతారు. మరి కొందరు వాటితో పాటు చిప్స్ కూడా తింటారు. ఇది కొందరికి సర్వసాధారణమైన అలవాటు. కానీ ఆరోగ్య నిపుణుల ప్రకారం ఈ ఆహార కలయిక అంత మంచిది కాదు. ఇది శరీరానికి హానికరం కాగలదని హెచ్చరిస్తున్నారు. మీకు కూడా ఈ అలవాటు ఉంటే వెంటనే ఈ అలవాటును మానేయడం మంచిది. ఇలా చల్లని పానీయాలతో చిప్స్ తినడం వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో ఇక్కడ తెలుసుకుందాం..చల్లని పానీయంతో చిప్స్ ఎందుకు తినకూడదు?

చల్లని పానీయాలలో చక్కెర అధికంగా ఉంటుంది. కొన్ని డ్రింక్స్‌లో కెఫీన్ కూడా ఉంటుంది. ఇది తాత్కాలికంగా శరీర దాహాన్ని తీర్చినప్పటికీ, వాస్తవానికి శరీరాన్ని నిర్జలీకరణానికి గురి చేస్తుంది. వేసవిలో శరీరానికి అవసరమైన నీటి కొరత వల్ల బలహీనత, తల తిరగడం, శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో సమస్యలకు కారణమవుతుంది. అంతేకాకుండా చిప్స్‌లో ఉప్పు, ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. ఇది శరీరంలో నీటి నష్టాన్ని పెంచి, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను దెబ్బతీస్తుంది. అధిక ఉప్పు తీసుకోవడం దాహాన్ని మరింత పెంచుతుంది. దీనివల్ల పదేపదే చల్లని పానీయాలు తాగాల్సి వస్తుంది. ఇది శరీరంలో అసమతుల్యతను పెంచే అవకాశం ఉంది.

ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయంటే..?

ఈ ఆహార కలయికను తరచూ తీసుకుంటే దీర్ఘకాలంలో బరువు పెరగడం, జీర్ణ సమస్యలు, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం కూడా పెరగవచ్చని నిపుణులు అంటున్నారు. ఇది ముఖ్యంగా పిల్లలు, యువతకు మరింత ప్రమాదకరం.

ఉత్తమ ప్రత్యామ్నాయాలు

శీతల పానీయాలకు బదులుగా సహజ పానీయాలను ఎంచుకోవడం మంచిది. ఉదాహరణకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరానికి తేమను అందిస్తాయి. చిప్స్‌కు బదులుగా వేయించిన మఖానా, వేరుశెనగలు, పండ్లు తినడం ఆరోగ్యకరమైన ఎంపిక. వేసవిలో శరీరంలోని నీటి స్థాయిని కాపాడుకోవడం చాలా ముఖ్యం. అందువల్ల అనారోగ్యకరమైన ఆహారం తినడం కంటే సమతుల్య ఆహారం తీసుకోవడం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

మామిడి పండ్లను తినేముందు ఇలా చేయడం తప్పనిసరి..!

మామిడి పండ్ల సీజన్ వచ్చేసింది! అయితే, పండ్ల రాజాను ఆస్వాదించే ముందు మనం చేసే ఒక చిన్న పొరపాటు ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. మామిడి పండ్లను తినే ముందు కనీసం 30 నిమిషాల పాటు నీటిలో ఎందుకు నానబెట్టాలో గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్‌లు చెబుతున్న ఆసక్తికరమైన కారణాలు ఇక్కడ ఉన్నాయి. ఆ వివరాల్లోకి వెళితే..మామిడి పండ్లను నానబెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలు:

ఫైటిక్ యాసిడ్ తొలగింపు: మామిడి పండ్లలో సహజంగానే ఫైటిక్ యాసిడ్ అనే యాంటీ-న్యూట్రియెంట్ ఉంటుంది. ఇది శరీరం ఇనుము , జింక్, కాల్షియం వంటి ఖనిజాలను గ్రహించకుండా అడ్డుకుంటుంది. నీటిలో నానబెట్టడం వల్ల ఈ యాసిడ్ బయటకు వచ్చేస్తుంది.

శరీర వేడి తగ్గుతుంది: మామిడి పండు శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది . దీనివల్ల ముఖంపై మొటిమలు, వేడి గడ్డలు లేదా జీర్ణ సంబంధిత సమస్యలు రావచ్చు. నానబెట్టడం వల్ల పండులోని అదనపు వేడి తగ్గి, శరీరానికి చలవ చేస్తుంది.

రసాయనాల ప్రక్షాళన: సాగు సమయంలో వాడే పురుగుల మందులు పండ్లను త్వరగా పండించడానికి వాడే రసాయనాలు నీటిలో నానబెట్టడం ద్వారా తొలగిపోతాయి. ఇది చర్మ అలర్జీలు, శ్వాసకోశ సమస్యల నుండి రక్షిస్తుంది.

మెరుగైన జీర్ణక్రియ: నానబెట్టిన మామిడి పండ్లను తినడం వల్ల కడుపు ఉబ్బరం, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

ఎంతసేపు నానబెట్టాలి?

మీకు సమయం ఉంటే 1 నుండి 2 గంటల పాటు నానబెట్టడం ఉత్తమం. అంత సమయం లేకపోతే కనీసం 25 నుండి 30 నిమిషాలైనా నీటిలో ఉంచడం మర్చిపోవద్దు. కేవలం రుచి కోసమే కాకుండా, పూర్తి ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ చిన్న చిట్కాను పాటించండి. హ్యాపీ మ్యాంగో సీజన్!

ఢిల్లీ క్యాపిటల్స్ ఘోర పరాభవం..

ఐపీఎల్ 2026 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ (ణజ) పరిస్థితి ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్నట్లుగా తయారైంది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ బ్యాటర్లు మరోసారి చేతులెత్తేయడంతో ఆ జట్టు ఖాతాలో ఒక అత్యంత చెత్త రికార్డు వచ్చి చేరింది. సొంత మైదానంలో కనీసం పోరాట పటిమ చూపలేక 155 పరుగులకే పరిమితమైన ఢిల్లీ, ఈ సీజన్‌లో పవర్‌ప్లేలో అత్యంత దారుణమైన ప్రదర్శన కనబరిచిన జట్టుగా నిలిచింది.పవర్‌ప్లేలో ఢిల్లీ చెత్త రికార్డులు

ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లు పవర్‌ప్లే (మొదటి 6 ఓవర్లు) లో దారుణంగా విఫలమవుతున్నారు. క్రిక్‌బజ్ గణాంకాల ప్రకారం.. నాలుగు కీలక అంశాల్లో ఢిల్లీ ఈ సీజన్‌లోనే అత్యంత చెత్త జట్టుగా నిలిచింది:1. వికెట్ల పతనం: ఇప్పటివరకు పవర్‌ప్లేలో ఏకంగా 21 వికెట్లు కోల్పోయారు.

2. యావరేజ్ రన్స్: ఒక్కో వికెట్‌కు కేవలం 23.85 పరుగులు మాత్రమే సాధిస్తున్నారు.

3. రన్ రేట్: ఓవర్‌కు కేవలం 8.35 పరుగులు మాత్రమే రాబడుతున్నారు.

4. డాట్ బాల్స్: ఏకంగా 46.4 శాతం బంతుల్లో ఒక్క పరుగు కూడా తీయడం లేదు.

సిఎస్‌కె బౌలర్ల ధాటికి విలవిల

ఢిల్లీ పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుందని తెలిసినా, బ్యాటర్లు ఏమాత్రం అప్లికేషన్ చూపించలేకపోయారు. ఓపెనర్ పతుమ్ నిస్సంక (19) ముఖేష్ చౌదరి బౌలింగ్‌లో అవుట్ కాగా, కె.ఎల్. రాహుల్ (12) అకీల్ హొస్సేన్ స్పిన్ ఉచ్చులో చిక్కుకున్నాడు. పవర్‌ప్లే ముగిసేసరికి ఢిల్లీ కేవలం 37 పరుగులు చేసి రెండు వికెట్లు కోల్పోయింది. అక్షర్ పటేల్ వంటి సీనియర్ ప్లేయర్లు కూడా కనీస బాధ్యత లేకుండా పెవిలియన్ చేరడం గమనార్హం.

సొంత మైదానంలో పరాయి జట్టుకు మద్దతు

ఢిల్లీ హోమ్ గ్రౌండ్ అయినప్పటికీ, స్టేడియం అంతా పసుపు మయంగా మారిపోయింది. ధోనీ వస్తున్నాడన్న వార్తతో ఫ్యాన్స్ ఎగబడ్డారు (ధోనీ మ్యాచ్‌కు రాకపోయినా). సిఎస్‌కె.. సిఎస్‌కె.. అన్న నినాదాలతో ఢిల్లీ ప్లేయర్లు మానసిక ఒత్తిడికి గురైనట్లు కనిపించింది. గత మ్యాచ్‌లో కేవలం 75 పరుగులకే ఆలౌట్ అయిన భయం బ్యాటర్ల కళ్లలో స్పష్టంగా కనిపించింది. కరుణ్ నాయర్, నితీష్ రాణాలు పేలవమైన స్వీప్ షాట్లు ఆడి వికెట్లు పారేసుకున్నారు.

రిజ్వీ, స్టబ్స్ పోరాటం వృథా

ఒక దశలో 69 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి ఢిల్లీ కష్టాల్లో పడింది. అయితే ట్రిస్టన్ స్టబ్స్ (31 బంతుల్లో 38), ఇంపాక్ట్ ప్లేయర్ సమీర్ రిజ్వీ (24 బంతుల్లో 40) అద్భుతంగా ఆడి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ కలిసి ఆరో వికెట్‌కు 65 పరుగులు జోడించడంతో ఢిల్లీ 155 పరుగుల గౌరవప్రదమైన స్కోరు సాధించగలిగింది. కానీ, టాప్ ఆర్డర్ చేసిన నష్టం ముందు ఈ స్కోరు సరిపోలేదు. చివరికి సంజు శాంసన్ మెరుపు ఇన్నింగ్స్‌తో సిఎస్‌కె ఈ లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

APTEL/25/A2844

క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా | సంపుటి : 02 | సంచిక : 163 | గురువారం 07- 05 - 2026 | పేజిలు : 4 | వెల. 2

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

తమిళనాడు అసెంబ్లీ రద్దు..

కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్

క్రైం కౌంటర్ న్యూస్ మే 06: చెన్నై: తమిళనాడులో టీవికే ప్రభుత్వం ఏర్పాటుపై ఓవైపు సస్పెన్స్ కొనసాగుతుండగా, మరోవైపు తమిళనాడు 16వ శాసనసభ (2021-26)ను గవర్నర్ రాజేంద్ర ఆర్లేకల్ బుధవారంనాడు రద్దు చేశారు. ఈనెల 5 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. గవర్నర్ నిరాకరణ.. ప్రమాణస్వీకారంలో జాప్యంఈనెల 7న ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజయ్ సారథ్యంలోని టీవీకే ఆలోచనగా ఉంది. ఇందుకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ప్రమాణస్వీకారం మరింత జాప్యమయ్యే అవకాశం ఉంది. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను విజయ్ కలిశారు. కాంగ్రెస్ ఇచ్చిన మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి కోరారు. అయితే విజయ్ చూపిన సంఖ్యాబలంతో గవర్నర్ సంతృప్తి చెందలేదు. ప్రభుత్వం ఏర్పాటు టీవీకేకు తగినంత సంఖ్యాబలం లేదని భావించిన గవర్నర్ 118 మంది సభ్యులు సమకూరిన తర్వాత రావాలని సూచించినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ఈ ఎన్నికల్లో టీవీకే 108 చోట్ల గెలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది సభ్యుల బలం సంపాదించలేకపోయింది. డీఎంకేతో పొత్తులో భాగంగా 5 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ విజయ్‌కు మద్దతు ప్రకటించింది. విజయ్ గెలిచిన రెండు సీట్లలో ఒక సీటును మినహాయిస్తే టీవీకే సంఖ్యాబలం 112కు చేరుకుంది. దీంతో మరో ఆరుగురి మద్దతు టీవీకేకు అవసరమైంది.

మద్దతుకు అన్నాడీఎంకే నో.. ప్రస్తుతం టీవీకేకు ఎవరు మద్దతు ఇవ్వనున్నారనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. విజయ్‌కు మద్దతిచ్చే అవకాశాలను అన్నాడీఎంకే బుధవారంనాడు నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ఎడప్పాడి పళనిస్వామి నివాసంలో పార్టీ ఎమ్మెల్యేలు సమావేశమై టీవీకేకు సపోర్ట్ ఇవ్వరాదని నిర్ణయించారు. డీఎంకే భాగస్వామ్య పార్టీ అయిన వీసీకే మద్దతును టీవీకే కోరినప్పటికీ ఆ పార్టీ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. వీసీకేకు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. టీవీకే ఆహ్వానం అందిననప్పటికీ డీఎంకే భాగస్వాములుగా ఉన్న వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లిం లిగ్ పార్టీలు టీవీకేకు సపోర్ట్ నిరాకరించాయి. ఈ పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌ను కలుసున్నారు. అనంతరం డీఎంకేకు తమ మద్దతు కొనసాగుతుందని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన ఆరుగురు ఎమ్మెల్యేల బలాన్ని టీఎంసీ ఎలా కూడగట్టనుందనేది సస్పెన్స్‌గా మారింది.

ఉత్తరాంధ్ర ప్రజల కల నెరవేరింది: ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్

క్రైం కౌంటర్ న్యూస్ మే 06: ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని, ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు దక్కుతుందని ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ అన్నారు. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు అంశంపై ఆయన స్పందించారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా కార్యక్రమంలో ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ మాట్లాడారు. ఈ రైల్వే జోన్ సాధన కోసం బీజేపీ ఎన్నో పోరాటాలు చేసిందని, విభజన చట్టంలో ఈ అంశంపై స్పష్టత లేనప్పటికీ కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. 'రాష్ట్ర విభజన చట్టంలో ప్రత్యేక రైల్వే జోన్ ఇవ్వాలని స్పష్టంగా పేర్కొనలేదు.. కేవలం ఈ అంశాన్ని పరిశీలించాలని మాత్రమే ఉంది. కానీ, 2019 ఎన్నికలకు ముందే ఈ జోన్‌ను ప్రకటించాం.. ఇప్పుడు ఆ కల నెరవేరింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైల్వే జోన్ ఏర్పాటుకు అవసరమైన భూమిని అందించడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఈ సుదీర్ఘ ప్రక్రియలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ జోన్ సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కీలక పాత్ర పోషించారు. వీరందరికీ కృతజ్ఞతలు. ఒకప్పుడు పీయూష్ గోయల్ మాట్లాడుతూ తెలంగాణ ఇవ్వడం సులువు, కానీ రైల్వే జోన్ ఇవ్వడం కష్టం అని అన్నారు. . అమరావతి రాజధానికి ఏ విధంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారో, అదే తరహాలో రైల్వే జోన్‌కు కూడా గెజిట్ నోటిఫికేషన్ వచ్చింది. రైల్వే జోన్ విషయంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయి. ప్రభుత్వం మంచి చేసినా వైఎస్సార్సీపీ, వామపక్షాలు గుర్తించడం లేదు. ఈ నెల 10వ తేదీ తర్వాత రాజకీయాల్లో మార్పులు రాబోతున్నాయి. తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోదీ ర్యాలీకి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడతాయి' అని అన్నారు.

ప్రపంచస్థాయికి ఎక్కిన గొడ్డలి పార్టీ నేరాలు: టీడీపీ ఎమ్మెల్సీ

క్రైం కౌంటర్ న్యూస్ మే 06: : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. కిల్లర్, క్రిమినల్, మాఫియా పార్టీలకు అధ్యక్షుడని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అభివర్ణించారు. ప్రపంచ స్థాయి ఇన్వెస్టిగేటివ్ ఛానల్ జావా డిస్కవర్ విడుదల చేసిన ప్లానెట్ కిల్లర్స్ ఫారెస్ట్ డిస్ట్రాయర్ డాక్యుమెంటరీలో వైసీపీ నేర చరిత్ర అంతా బయట పడిందని విమర్శించారు

బుధవారం రాజధాని అమరావతిలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విలేకర్లతో మాట్లాడుతూ.. గొడ్డలి పార్టీ నేరాలు ప్రపంచ స్థాయికి ఎక్కాయన్నారు. వైఎస్ జగన్ అనుచరుడు.. ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి అరాచకాలు అన్నీ వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. 2003లో సీఎం నారా చంద్రబాబుపై అలిపిరి క్లేమోర్ మైన్ దాడిలో ఈ కొల్లం గంగిరెడ్డి నిందితుడిగా ఉన్నాడని గుర్తు చేశారు.

వైఎస్ జగన్ బాబాయి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కూడా అతడు ప్రధాన నిందితుడిగా ఉన్నారని చెప్పారు. అలాంటి వ్యక్తులతో వైఎస్ జగన్ అంటకాగుతున్నారని మండిపడ్డారు. 30 క్రిమినల్ కేసులు ఉన్న జగన్ రెడ్డి, 27 కేసులు ఉన్న కొల్లం గంగిరెడ్డి బెయిల్‌పై బయట తిరుగుతున్నారని వివరించారు. జగన్ సహవాసం అంతా ప్రపంచ స్థాయి స్మగ్లర్లు, నేరస్తులతోనే అని ఆమె వ్యంగ్యంగా అన్నారు.

సీఎం చంద్రబాబు ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకర్షిస్తుంటే.. వైఎస్ జగన్ స్మగ్లర్లు, నేరస్తులతో చెట్టపట్టాల్ వేసుకుని తిరుగుతున్నారని టీడీపీ ఎమ్మెల్సీ అనురాధ తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌లో వాడే గొడ్డళ్లన్నీ ఇడుపులపాయి నుంచే వెళ్లాయని

ఆరోపించారు. జగన్ రెడ్డి విజయవాడ, తాడేపల్లి వదిలి బెంగళూరులో కూర్చొని నేరాలు, ఘోరాలకు స్కెచ్‌లు వేస్తున్నట్లుగా తమకు అనుమానం కలుగుతోందన్నారు. వైసీపీలో ఏ నాయకుడి వెనుక చూసినా నేర చరిత్ర ఉంటుందని పంచుమర్తి అనురాధ ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా చాలా మంది వైసీపీ నాయకుల నేర చరిత్రలు జావా డిస్కవర్‌లోకి వస్తాయని పేర్కొన్నారు. వైసీపీని గొడ్డలి పార్టీ అంటారా? అంటూ ఆ పార్టీకి చెందిన మహిళా నేత వాపోతోందన్నారు. వివేకానందరెడ్డిని గొడ్డలితో ఏడుసార్లు నరికి దారుణంగా హత్య చేశారని తెలిపారు. అలాంటి పార్టీని గొడ్డలి పార్టీ అనక మరేమంటారు? అని ఈ సందర్భంగా వైసీపీ నేతలకు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ చురకలంటించారు.

ముగిసిన కస్టడీ.. పోలీసులకు సహకరించని అనంత బాబు

క్రైం కౌంటర్ న్యూస్ మే 06: వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు పోలీస్ కస్టడీ ముగిసింది. ఈరోజు(బుధవారం) ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం ఎమ్మెల్సీని జీజీహెచ్ ఆస్పత్రికి పోలీసులు తీసుకొచ్చారు. మరికాసేపట్లో న్యాయస్థానం ఎదుట అనంత బాబును ప్రవేశపెట్టనున్నారు. అయితే పోలీస్ కస్టడీలో వైసీపీ ఎమ్మెల్సీ విచారణకు ఏమాత్రం సహకరించనట్లు పోలీసులు చెబుతున్నారు. డ్రైవర్ హత్య కేసులో సాక్షులను ప్రభావితం చేసిన కేసులో పోలీసులు 50 వరకు ప్రశ్నలు అడుగగా.. దేనికి కూడా అనంత బాబు సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. సాక్షులను బెదిరించిన రౌడీ షీటర్లతో తనకే సంబంధం లేదంటూ అనంత బాబు బుకాయించినట్లు సమాచారం. నేడు రాజమండ్రి జిల్లా కోర్టులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు కేసులో మూడు పిటిషన్లపై విచారణ జరగనుంది. దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడు అనంత బాబుకు బెయిల్ రద్దు చేయాలంటూ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ళ సుబ్బారావు వేసిన పిటిషన్‌పై విచారణ జరగనుంది. అలాగే సాక్షులను ప్రభావితం చేసిన కేసులో కాకినాడ సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ అనంత బాబు వేసిన పిటిషన్‌పై కోర్టు విచారించనుంది. సాక్షులను ప్రభావితం చేసిన కేసులో ఏ5 నిందితుడిగా ఉన్న న్యాయవాది ముందస్తు బెయిల్ పిటిషన్‌పైనా ఈరోజు రాజమండ్రి జిల్లా కోర్టులో విచారణ జరగనుంది.

ఏసీల తయారీ కేంద్రంగా శ్రీసిటీ.. నేడు లోకేశ్ శంకుస్థాపన

క్రైం కౌంటర్ న్యూస్ మే 06: దక్షిణ భారతదేశంలో ఎయిర్ కండిషన్ల తయారీ కేంద్రంగా శ్రీసిటీ రూపుదిద్దుకుంది. ప్రస్తుతం డైకిన్, ఎల్‌జీ, హ్యావెల్స్, బ్లూస్టార్, అంబర్ ఎంటర్ ప్రైజెస్, హైసెన్స్, థెర్మాక్స్, వంటి ప్రముఖ సంస్థలతో పాటు నైడెక్, పానాసోనిక్, లైఫ్ సెల్యూషన్, అథెలా ఎలక్ష?ట్రనిక్స్, ఈప్యాక్ సహా మొత్తం 32 విడి భాగాల సరఫరా కంపెనీలు ఇక్కడ ఏర్పాటు కావడంతో దేశంలోనే అతిపెద్ద ఏసీల తయారీ హబ్‌గా శ్రీసిటీ మారబోతోంది. శ్రీసిటీలోని హెచ్‌వీఏసీ అండ్ ఆర్ (హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్) వాతావరణంతో పాటు మౌలిక సదుపాయాలు, పోర్ట్ ఆధారిత లాజిస్టిక్స్ సేవల కారణంగా ప్రముఖ ఏసీ పరిశ్రమలు శ్రీసిటీలో తమ సంస్థలను ఏర్పాటు చేసేందుకు మొగ్గు చూపుతున్నాయి. ప్రస్తుతం దేశంలో తయారయ్యే ఎయిర్ కండిషన్లలో దాదాపు 40 శాతం శ్రీసిటీలోనే తయారవుతుండడం విశేషం. ఎల్జీ, డైకిన్ కంపెనీల విస్తరణతో పాటు క్యారియర్ పరిశ్రమ ఏర్పాటుతో 2028 నాటికి ఈ వాటా 70 శాతం పెరిగే అవకాశం ఉందని అంచనా.

రూ. 1000 కోట్ల పెట్టుబడితో క్యారియర్

ఏసీ తయారీ రంగంలో పేరొందిన 'క్యారియర్ గ్లోబల్' రూ.1000 కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో అత్యాధునిక తయారీ యూనిట్‌ను స్థాపించనుంది. సాధారణంగా ఇళ్ళలో, కార్యాలయాల్లో ఉపయోగించే ఒక టన్ను,రెండు టన్నుల సామర్థ? కలిగిన ఏసీలే కాకు ండా డేటా సెంటర్లు,భారీ పారిశ్రామిక సముదాయాలకు వినియోగించే 1000 టన్నుల నుంచి 5000 టన్నుల సామర్థ్యం కలిగిన బారీ కూలింగ్ సిస్టమ్స్ తయారుచేయనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 40 ఎకరాల స్థలం కేటాయించారు. ప్రత్యక్షంగా వెయ్యి మందికి, రెండు వేలమందికి పరోక్షంగా ఉపాధి లభించే ఈ బృహత్తర ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి లోకేశ్ బుధవారం ఉదయం శంకుస్థాపన చేయనున్నారు.

నేడు లోకేశ్ శంకుస్థాపనశ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ శంకుస్థాపనకు మంత్రి లోకేశ్ హాజరు కానున్నారు. ఉండవల్లి నుంచి ఉదయం 9.45 గంటలకు హెలికాప్టర్ ద్వారా శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు ఆయన చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన 10.10గంటలకు క్యారియర్ శంకుస్థాపన వేదిక వద్దకు చేరుకుంటారు. శంకుస్థాపన అనంతరం 11.40 గంటలకు శ్రీసిటీ హెలిప్యాడ్ నుంచి ఉండవల్లికి తిరుగు పయనమవుతారు.

మందుల మాఫియాకు పెద్దల అండ..

స్విమ్స్‌లో 3వ నెంబరు బ్రాండెడ్ షాపులో నాసిరకం మందుల విక్రయాలు రద్దు చేయాలని గతేడాదిలోనే టీటీడీ బోర్డు నిర్ణయించినా కొనసాగుతున్న వైనం తాజాగా రెండేళ్ల గడువు పొడిగించేందుకు తెరవెనుక జరుగుతున్న ప్రయత్నాలు

క్రైం కౌంటర్ న్యూస్ మే 06: తిరుపతి: పేదలకు చౌకగా అత్యాధునిక వైద్యం అందించాలనే సదుద్దేశంతో తిరుపతిలో టీటీడీ నిర్వహిస్తున్న స్విమ్స్ ఆస్పత్రిలో మందుల షాపుల పేరిట మాఫియా నడుస్తోంది. స్విమ్స్ ఓపీడీ బ్లాకు వద్ద వున్న 3వ నెంబరు బ్రాండెడ్ మందుల షాపులో నాసిరకం మందులను అధిక ధరలకు విక్రయించి రోగులను దోచేయడంతో పాటు వారి ప్రాణాలతోనూ చెలగాటమాడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ దుకాణానికి బ్రాండెడ్ కేటగిరీ కింద 2024 డిసెంబరులో టెండర్లు పిలిచారు. నాగపూర్‌కు చెందిన ఇన్నోవేటివ్ ఫార్మాస్యూటికల్స్ సంస్థ నెలవారీ అద్దె రూ. 36 అక్షలు చొప్పున టెండరు దాఖలు చేసి షాపు దక్కించుకుంది. గతేడాది ఫిబ్రవరిలో టీటీడీతో అగ్రిమెంటు కుదుర్చుకుని షాపు ప్రారంభించారు. అయితే ఆరంభం నుంచే ఈ షాపు నిర్వహణపై తీవ్రస్థాయిలో ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చాయి. బ్రాండెడ్ కేటగిరీ కింద దక్కించుకున్న షాపులో నాసిరకం మందులను అధిక ధరలతో రోగులకు విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై గతేడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో తనిఖీలు జరపగా అక్రమాలు వాస్తవమని తేలింది. నెఫ్రాలజీ, కార్డియాలజీ, న్యూరో సర్జరీ, అంకాలజీ వంటి కీలక విభాగాల రోగులకు ప్రత్యేకమైన మందులు ఇక్కడ విక్రయించాల్సి వుంది. అయితే నాణ్యత లేని మందులు విక్రయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారంటూ ఆయా విభాగాల వైద్యులే ఆ షాపులో మందులు కొనుగోలు చేయవద్దంటూ రోగులకు సూచించే పరిస్థితి తలెత్తింది.

కడప జిల్లాకు చెందిన ఓ మహిళ ఆరోగ్యం ఇక్కడ కొనుగోలు చేసిన మందులతో మరింత దిగజారి ప్రాణాపాయ స్థితికి చేరుకుందంటూ కుటుంబీకులు న్యాయవాది ద్వారా స్విమ్స్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం పరిస్థితి తీవ్రతను తెలిపింది. గతేడాది మార్చి, ఏప్రిల్, మే నెలల్లో టీటీడీ, స్విమ్స్ అధికారులు తనిఖీలు, ఆడిట్‌లు నిర్వహించి పలు అక్రమాలు జరిగినట్టు తేల్చారు. గతేడాది జూన్‌లో టీటీడీ ఈవో షాపు నిర్వాహకులకు షోకాజ్ నోటీసు కూడా జారీ చేశారు. నవంబరులో స్విమ్స్ ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసు జారీ చేశారు. అయినా షాపు మాత్రం ఇప్పటికీ నిక్షేపంగా నడుస్తూనే వుంది. షాపు రద్దుకు టీటీడీ బోర్డు తీర్మానం చేసినా....

గతేడాది అక్టోబరులో ఈ షాపు వ్యవహారంపై టీటీడీ బోర్డు సభ్యుడు జి.భానుప్రక్ష?షరెడ్డి ఫిర్యాదు చేశారు. దీనిపై అదే నెల 28వ తేదీన జరిగిన పాలకమండలి సమావేశంలో చర్చ నడిచింది. చివరికి షాపు కేటాయింపును రద్దు చేయాలని, తిరిగి టెండర్లు పిలవాలని పాలకమండలి తీర్మానం (నంబరు 522) కూడా చేసింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు దీన్ని బహిరంగంగా కూడా ప్రకటించారు. అయితే ఆశ్చర్యకరంగా ఇంతవరకూ టీటీడీ బోర్డు తీర్మానం అమలుకు నోచుకోలేదు. ఈ షాపు నిర్వహణలో జరుగుతున్న అక్రమాల గురించి, తనిఖీలలో నిర్ధారణ అయినా చర్యలు తీసుకోకపోవడం గురించి గత నెలలో ప్రభుత్వానికి మళ్ళీ ఫిర్యాదులు అందాయి. టీటీడీ విజిలెన్స్ విభాగం తనిఖీలు చేసి అక్రమాలు వాస్తవమని నివేదికలు ఇచ్చినా చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రశ్నిస్తూ టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రక్ష?షరెడ్డి ప్రభుత్వానికి, టీటీడీ ఈవోకు లేఖలు రాసినట్టు సమాచారం. దీంతో ఈ సారి ఏకంగా సీఎంవో స్పందించినట్టు తెలిసింది. బోర్డు సభ్యుడు గత నెల 3వ తేదీన

ఈవోకు ఫిర్యాదుతో కూడిన లేఖను అందజేయగా అదే రోజు ఈవో రవిచంద్ర గత నెల 6వ తేదీన కీలక అధికారులతో సమావేశం నిర్వహించి చర్యలు తీసుకోవాలంటూ విద్య, వైద్య విభాగాల జేఈవోను ఆదేశించారు. 6వ తేదీన నిర్వహించిన సమావేశంలో 3వ నెంబరు షాపు నిర్వాహకులపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా నిర్ణయం తీసుకున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయాల్సింది స్విమ్స్ అధికారులా లేక టీటీడీ ఎస్టేట్స్ అధికారా అన్నది టీటీడీ లా అధికారితో మాట్లాడి నిర్ధారించాలంటూ స్విమ్స్ డైరెక్టర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. నెల దాటుతున్నా ఇంతవరకూ చర్యలూ తీసుకోలేదు. వాస్తవానికి ఆ షాపు గడువు ఈ ఏడాది జనవరిలోనే ముగిసింది. చర్యలతో నిమిత్తం లేకుండా గడువు ముగిసినందున షాపును మూసివేయించి కొత్తగా టెండర్లు పిలవాల్సి వుంది. అయితే ఎందుకో అధికారులు ఆ ప్రయత్నం కూడా చేయలేదు. రద్దు కావాల్సిన షాపు గడువు దాటినా నిక్షేపంగా మూడు నెలలకు మించి నేటికీ నడుస్తూనే వుంది.

గడువు పొడిగింపు వెనకున్నపెద్దలెవరు?

తీవ్రస్థాయి అరోపణలు ఎదుర్కొంటున్న స్విమ్స్ 3వ నెంబరు బ్రాండెడ్ మందుల దుకాణం నిర్వాహకులపై ఏడాదిగా చర్యలు తీసుకోని స్విమ్స్, టీటీడీ అధికారులు ఇపుడు చర్యలకు బదులు ఏకంగా గడువు పొడిగించేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్విమ్స్‌తో పాటు టీటీడీలో కూడా కొందరు అధికారులు షాపు నిర్వాహకులకు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలున్నాయి. షాపు రద్దుకు ఏకంగా తీర్మానమే చేసిన టీటీడీ బోర్డు నేడు జరిగే సమావేశంలో ఈ షాపును మరో రెండేళ్ళ పాటు కొనసాగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందన్న ప్రచారం జరుగుతోంది. గడువు పొడిగించాలన్న ప్రయత్నాల వెనుక ఎవరున్నారన్నది చర్చనీయాంశంగా మారుతోంది. కొందరు రాజకీయ నేతలు భారీ డీల్ కుదుర్చుకుని షాపు కొనసాగింపునకు స్విమ్స్, టీటీడీ అధికారులతో పాటు పాలకవర్గంపై కూడా తీవ్రస్థాయిలో ఒత్తిళ్ళు తెస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

నూతన పట్టాదారు పాసుపుస్తకాలతో భూ వివాదాలకు చెక్

గడ్డమణుగు గ్రామంలో 424 పాసులు పంపిణీ - రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

ఎన్టీఆర్ జిల్లా,మైలవరం నియోజకవర్గం,మే 06(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్): జి.కొండూరు మండలం గడ్డమణుగు గ్రామంలో బుధవారం నాడు నిర్వహించిన "మీ భూమి--మీ హక్కు" కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు 424 నూతన పట్టాదారు పాసుపుస్తకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రీ సర్వే 2.0 ద్వారా రైతుల భూ హక్కులు రక్షించబడతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో రూపొందించిన ఈ పాసుపుస్తకాల ద్వారా బ్యాంకు రుణాలు, వ్యవసాయ పెట్టుబడులు సులభమవుతాయని పేర్కొన్నారు. అలాగే, గడ్డమణుగులో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను ప్రారంభించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల గాంధీ,స్థానిక నాయకులు, అధికారులు, రైతులు మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విజయవాడ నూతన ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన - వెన్నెల శ్రీను

ఎన్‌టీఆర్ జిల్లా, మే 06(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్): విజయవాడ నూతన రెవెన్యూ డివిజనల్ అధికారిగా (ఆర్డీవో) వెన్నెల శ్రీను బుధవారం నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ రెవెన్యూ సేవలతో పాటు ప్రజలకు అత్యంత పారదర్శకంగా పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అందించడంలో ప్రత్యేక ముద్ర వేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా క్షేత్రస్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తించాలని సూచిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

కర్నూలులో టిడిపి నూతన కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ

క్రైం కౌంటర్ న్యూస్ మే 06: కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజా కార్యక్రమం జరిగింది. ఆర్ ఉ బి క్వార్టర్స్ సమీపంలో, చర్చ్ ఎదురుగా, సి. క్యాంప్ సర్కిల్, నంద్యాల్ రోడ్‌లో ఈ నిర్మాణం చేపట్టారు. జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కే. ఈ. ప్రభాకర్, కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా, మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నూతన కార్యాలయం జిల్లా నాయకులు, కార్యకర్తలకు సమన్వయ వేదికగా మారి పార్టీ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.

ఉద్యాన రంగానికి ఊతమివ్వండి

బ్యాంకులు, నాబార్డును కోరిన సీఎం 5.11 లక్షల కోట్లతో రుణ ప్రణాళిక



క్రైం కౌంటర్ న్యూస్ మే 06: రాష్ట్రంలో ఉద్యాన రంగాన్ని ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఆలోచనలకు మద్దతుగా నిలవాలని బ్యాంకులు, నాబార్డు ప్రతినిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఏడాదికి 450 లక్షల టన్నుల ఉద్యాన ఉత్పత్తులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్(నాబార్డు) 'క్రెడిట్ ప్లాన్ స్టేట్ ఫోక్‌స'ను సీఎం ఆవిష్కరించారు. 2026-27కు రూ.5.11 లక్షల కోట్ల రుణ ప్రణాళికతో నాబార్డు రూపొందించిన అంచనా పత్రాన్ని ఆయన విడుదల చేశారు. దీనిలో సాగు రంగానికి రూ.2.55 లక్షల కోట్లు కేటాయించారు. దీనిలో.. పంట రుణాలకు రూ.1.66 లక్షల కోట్లు, పశుసంవర్ధక రూ.34,972 కోట్లు, మత్స్యశాఖకు రూ.21,098 కోట్లు,ఉద్యానశాఖకు రూ.11,961 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణకు రూ.8,265 కోట్లు ఇస్తారు. ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో ఉద్యాన వనాల అభివృద్ధికి రూ.5,313 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.9,957 కోట్లు, అనుబంధ కార్యకలాపాలకు రూ.12,687 కోట్లు కేటాయిస్తారు. ఎంఎస్ఎంఈలకు రూ.1.64 లక్షల కోట్లు ప్రతిపాదించారు. నాబార్డు సీజీఎం ఎమ్మార్ గోపాల్, జీఎంకేవీఎస్ ప్రసాద్, ఎస్ఎల్‌బీసీ, ఎస్బీఐ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో తక్కువ ఉత్తీర్ణతపై చర్యలు

జేఎల్స్‌కు షోకాజ్ నోటీసులు... గెస్ట్ ఫ్యాకల్టీ తొలగింపు 50 కాలేజీల ప్రిన్సిపాళ్లతో ఇంటర్ బోర్డు కార్యదర్శి సమీక్ష

క్రైం కౌంటర్ న్యూస్ మే 06: ఇంటర్మీడియట్ ఫలితాల్లో అతి తక్కువ ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫ్యాకల్టీపై ఇంటర్ విద్యామండలిచర్యలకు దిగింది. ఆయా సబ్జెక్టుల జూనియర్ లెక్చరర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపింది. గెస్ట్ ఫ్యాకల్టీని పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా 50 ప్రభుత్వ కాలేజీల ప్రిన్సిపాళ్లతో ఇంటర్ బోర్డు కార్యదర్శి పి.రంజిత్ బాషా మంగళవారం బోర్డు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. తక్కువ ఉత్తీర్ణత సాధించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు రోజూ తరగతులకు హాజరు కాకపోవడం, సకాలంలో సిలబస్ పూర్తిచేయకపోవడం, రివిజన్ టెస్టుల నిర్వహణలో నిర్లక్ష్యం ఈ పరిస్థితికి ప్రధాన కారణాలుగా గుర్తించారు. క్షేత్రస్థాయిలో బోధనపై ప్రిన్సిపాళ్ల పర్యవేక్షణ లోపించిందని కార్యదర్శి అభిప్రాయపడ్డారు. సబ్జెక్టు లెక్చరర్లతో పాటు కాలేజీ ప్రిన్సిపాళ్లు కూడా వ్యక్తిగతంగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. వచ్చే ఏడాది ప్రారంభం నుంచే క్వశ్చన్ బ్యాంక్‌లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ సమీక్షలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సైమన్ విక్టర్ పాల్గొన్నారు.

కాకినాడలో కొత్త విమానాశ్రయం

రాష్ట్రంలో కాకినాడ జిల్లాలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనలపై ఏపీ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏఏడీసీ) నివేదిక కోరింది. తుని-అన్నవరం మధ్య విమానాశ్రయం ఏర్పాటుకు ప్రణాళికలు జరుగుతున్న నేపథ్యంలో, దాని సాధ్యాసాధ్యాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదికను త్వరలో సిద్ధం చేసి ఏఏడీసీకి పంపించనున్నారు. ఈ ప్రతిపాదనలు ఏపీలో కొత్తగా విమానాశ్రయాల ఏర్పాటులో భాగంగా ఉన్నాయి.

రాష్ట్రంలో భారీగా ముడి ఇనుప ఖనిజం నిల్వలు

17 బ్లాక్‌ల్లో 2,700 మిలియన్ టన్నులు
దాని విలువ రూ. 2.40 లక్షల కోట్లకు పైనే
మైనింగ్ మొదలైతే ఏటా 110 టన్నుల ఉత్పత్తి
1.90 లక్షల కోట్ల పెట్టుబడులకు చాన్స్
1.50 లక్షల మందికి ఉపాధి అవకాశాలు
గనుల శాఖపై సమీక్షలో సీఎంకు నివేదిక



క్రైం కౌంటర్ న్యూస్ మే 06: : మన రాష్ట్రంలో భారీగా ఇనుప ఖనిజం నిల్వలు ఉన్నట్లు గనుల శాఖ నిర్ధారించింది. రాష్ట్రాన్ని స్టీల్ హబ్‌గా మార్చేలా 17 బ్లాక్‌ల పరిధిలో 2.40 లక్షల కోట్ల విలువైన 2,700 మిలియన్ టన్నుల నిల్వలున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష సందర్భంగా కీలక నివేదికను సమర్పించింది. ఓబుళాపురం, మించేరి, గుటుపల్లి, వె ల్దుర్తి, కొణిజేడు, లక్ష్మక్కపల్లె (2 బ్లాక్‌లు), అద్దంకివారిపాలెం, వాడేపల్లి, లేటపల్లె, నాగయ్యపల్లె, పగడాలపల్లె, మిన్నయ్యగారిపల్లె, లక్కంవాండ్లపల్లె, శివపురం, సడుకొండ, ఎర్రకొండ ప్రాంతాల్లో ఐరన్‌ఓర్ బ్లాక్‌లను గుర్తించారు. ఇందులో కొణిజేడులో 1307 హెక్టార్లలో ఉన్న ఐరన్‌ఓర్ ఏపీఎండీసీ లీజులో ఉంది. లక్ష్మక్కపల్లెలోని రెండు బ్లాక్‌లు, అద్దంకివారిపాలెంలోని ఒక బ్లాక్ జేఎస్‌డబ్ల్యూ కంపెనీ లీజులో ఉంది. వాడేపల్లె–535హెక్టార్లు, లేటపల్లె–1,000 హెక్టార్లు, నాగయ్యపల్లె–239 హెక్టార్లు, పగడాలపల్లె–227 హెక్టార్లు, లక్కంవాండ్లపల్లె 300 హెక్టార్లలో ఉన్న ఐరన్‌ఓర్ లీజులు ఇంకా ఎవ్వరికీ కేటాయించలేదు. ఇందులో ఓబుళాపురంలో 190 హెక్టార్లలో ఉన్న లీజులు వివాదంలో ఉన్నాయి. మొత్తంగా 13 వేల హెక్టార్ల పరిధిలో ఇనుప ఖనిజం నిక్షేపాలున్నట్లు గనులశాఖ స్పష్టత ఇచ్చింది. అన్ని చోట్ల మైనింగ్ మొదలైతే ఏటా కనీసం 110 మెట్రిక్ టన్నుల మేర ఇనుప ఖనిజం బయటకు తీయడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అయితే, ఇందులో 80 శాతం బ్లాక్‌లు రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్నాయి. ఇక్కడ మైనింగ్ చేయాలంటే, ఆ మేరకు సమానమైన భూమిని అటవీశాఖకు కేటాయించాల్సి ఉంది. ఈ విషయంలో విధాన నిర్ణయాలు తీసుకోవాలని గనులశాఖ కోరింది. గుర్తించిన 17 బ్లాక్‌ల్లో మైనింగ్ మొదలయితే రాష్ట్రంలో కనీసం రూ. 1.90 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. 1.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని నివేదించారు.

మరిన్ని నిక్షేపాలను గుర్తించండి

ఇప్పటికే గుర్తించిన బ్లాక్‌ల లీజుల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రాన్ని స్టీల్‌హబ్‌గా తీర్చిదిద్దేందుకు ముడి ఇనుప ఖనిజం మైనింగ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అరుదైన ఖనిజాల మిషన్ ఏర్పాటుపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది. కాగా, బెరైటీస్ ఎగుమతులపై కేంద్రం ఇటీవలి కాలంలో విధించిన నియంత్రణ, నిషేధం వల్ల ఆదాయం తగ్గుతుందని, రాష్ట్రంలో చిన్న కంపెనీలపై తీవ్ర ప్రభావం పడి కార్మికులకు ఉపాధి లేకుండా పోతోందని అధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కేంద్రంతో చర్చిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కాగా, గనుల శాఖ ఆదాయం 2025–26లో కొంత పెరిగింది. ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ. 3,416 కోట్లకు ఆదాయం చేరింది. ఈ నేపథ్యంలో 2026–27 సంవత్సరానికి రూ. 4,650 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. సమావేశంలో ఆ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఏపీఎండీసీ ఎండీ ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేసవి ఎండల నుంచి ప్రయాణికులకు ఉపశమనం

–ఏలూరు లాకుల బస్ స్టాప్‌లో గ్రీన్ మ్యాట్ టెంట్, మజ్జిగ–– చల్లని త్రాగు నీటి పంపిణీ
ప్రారంభించిన గవర్నర్‌పేట–2 డిపో మేనేజర్ ఎం.వి. ప్రసాద్

ఏపీ,విజయవాడ,మే 06(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్): ఏపీ ఎస్ ఆర్టీసీ ఎండీ ఆదేశాల మేరకు ప్రయాణికులకు వేసవి ఎండలు తగలకుండా చర్యలు చేపట్టారు. ఏలూరు లాకుల బస్ స్టాప్ వద్ద గ్రీన్ మ్యాట్ టెంట్‌ను ఏర్పాటు చేసి, ప్రయాణికులకు చల్లని నీడ కల్పించారు.అలాగే, అక్కడికి వచ్చే ప్రయాణికులకు మజ్జిగ మరియు చల్లని మంచినీటిని పంపిణీ చేసి ఉపశమనం కలిగించారు. ఈ కార్యక్రమాన్ని గవర్నర్‌పేట–2 డిపో మేనేజర్ ఎం.వి. ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రయాణికులు ఈ చర్యలను అభినందిస్తూ, వేసవి కాలంలో ఇలాంటి సదుపాయాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు.

మనసులు గెలవండి ప్రజలే మనల్ని మళ్లీ మళ్లీ గెలిపిస్తారు

ఎన్నికల్లో ప్రతి ఓటూ కీలకమే
తమిళనాట ఒక్క ఓటుతోనూ గెలిచారు
టీడీపీ కార్యకర్తలతో లోకేశ్ 'కాఫీ కబుర్లు'

క్రైం కౌంటర్ న్యూస్ మే 06: టీడీపీలో వ్యక్తు లు శాశ్వతం కాదని, పార్టీ శాశ్వతమని టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి లోకేశ్ అన్నారు. పార్టీ శ్రేణులు ఏమైనా సమస్యలుంటే అంతర్గత వేదికలపై మాట్లాడి పరిష్కరించుకోవాలని, బహిరంగ వేదికలు ఎక్కవద్దని సూచించారు. ప్రజల్లో పార్టీ ప్రతిష్ఠను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వివిధ కారణాలతో నాయకత్వంపై అలిగి, ఇంట్లో పడుకోవడం వల్ల అంతిమంగా పార్టీ నష్టపోతుందని హితవు పలికారు. అమరావతి ఉండవల్లి నివాసంలో మంగళవారం సాయంత్రం టీడీపీ క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులతో నిర్వహించిన కాఫీ కబుర్లు కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. "మనం చేసిన అభివృద్ధి–సంక్షేమం ప్రజలకు వివరించండి, అహంకారం వీడి సత్ప్రవర్తన, మంచి మాటలతో ప్రజల మనసులను గెలవండి. ప్రజలే మనల్ని మళ్లీ మళ్లీ గెలిపిస్తారు' అని లోకేశ్ పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. గత ఎన్నికల్లో గొడ్డలి పార్టీ 151 నుంచి 11 సీట్లకు దిగజారడానికి వారి అహంకారమే కారణమన్నారు. చంద్రబాబు వద్ద కోటరీలు లేవని, సామాన్య కార్యకర్త సైతం నేరుగా ఆయనను కలిసి సమస్యలు చెప్పుకొనే అవకాశం ఉందన్నారు. ప్రతి వారం చంద్రబాబు లేక తాను కేంద్ర కార్యాలయంలో క్యాడర్‌కు అందుబాటులో ఉంటామన్నారు. "ప్రస్తుతం దేశంలో రూ.4 వేలు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రం కూడా ఇదే. ఓ వైపు సంక్షేమాన్ని అమలు చేస్తూనే పోలవరం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును పూర్తి చేసుకుంటున్నాం. అమరావతి పనులను, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిని పరుగులెత్తిస్తున్నాం. అందువల్ల నెగిటివ్ ఆలోచనలు వద్దు. తమిళనాడు ఎన్నికల్లో ఒక్క ఓటుతో గెలిచిన ఎమ్మెల్యే కూడా ఉన్నారు. 2027లోగా రాష్ట్రం లో అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తా. చంద్రబాబు, నేను పర్యటనలకు మా సొంత వాహనాలనే వినియోగిస్తున్నాం అని లోకేశ్ పేర్కొన్నారు.

మై టీడీపీ' యాప్ కీలకం

"దీర్ఘకాలం అధికారంలో కొనసాగేందుకు బీజేపీ అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేస్తున్నాం. మన పార్టీలో 'మై టీడీపీ' యాప్ ఉన్నట్టే, బీజేపీకి సరళ్ యాప్ ఉంది. కేంద్రమంత్రి నుంచి సామాన్య కార్యకర్త వరకు వారు చేసే రోజువారీ పనిని ఆ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. 'మై టీడీపీ' యాప్‌లో టాప్ 10 మంది కార్యకర్తలను ప్రతి మూడు నెలలకోసారి కలు స్తాం. ప్రతి నాయకుడి పనితీరును చంద్రబాబు ప్రతి 3 నెలలకోసారి సమీక్షిస్తారు. పనిచేసే వారిని గుర్తించి సముచిత స్థానం కల్పి స్తాం." అని లోకేశ్ భరోసా ఇచ్చారు.

జగన్ అండ్ కో క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు.. పల్లా శ్రీనివాసరావు ధ్వజం

క్రైం కౌంటర్ న్యూస్ మే 06: వైసీపీ అధినేత మైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైతెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం రైల్వేజోన్ విషయంలో వైసీపీ క్రెడిట్ చోరీకి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధి కోసమే జగన్ అండ్ కో లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు (బుధవారం) విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 2019 నుంచి ఐదేళ్ల పాటు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ అండ్ కో ఎందుకు ప్రత్యేక రైల్వే జోన్‌ను సాధించలేకపోయారు? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వేజోన్ సాధించుకున్న విషయం అందరికీ అర్థమైందని చెప్పుకొచ్చారు. కేంద్రప్రభుత్వం దక్షిణ కోస్తా రైల్వేజోన్‌కు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం చాలా సంతోషమని అన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని.. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ కావాలన్న ఉత్తరాంధ్ర ప్రజల కల ఫలించిందని చెప్పారు. జూన్ 1వ తేదీ నుంచి కార్యకలాపాలు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. కేంద్రం సహకారంతోనే ప్రత్యేక రైల్వేజోన్‌ను సాధించుకున్నామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

16 మందికి 120కి 120 మార్కులు.. గోదావరి జిల్లాలకే ఎక్కువ ర్యాంకులు

క్రైం కౌంటర్ న్యూస్ మే 06: డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలీసెట్–2026లో 91.37 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్ష ఫలితాలను మంగళవారం ఉదయం 10.30 గంటలకు మంత్రి లోకేశ్ 'ఎక్స్' ద్వారా విడుదల చేశారు. ఏప్రిల్ 25న నిర్వహించిన పరీక్షకు ఈసారి రికార్డు స్థాయిలో 1,77,581 మంది దరఖాస్తు చేసుకున్నారు. 1,63,008 మంది పరీక్షకు హాజరవగా 1,48,950 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బాలికలు 93.57 శాతం మంది, బాలురు 89.88 శాతం మంది అర్హత సాధించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యధికంగా 99.11 శాతం మంది, పోలవరం జిల్లాలో 95.46 శాతం మంది, ప్రకాశం జిల్లాలో 94.72 శాతం మంది అర్హత సాధించారు. శ్రీసత్యసాయి జిల్లా 87.85 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. పాలీసెట్‌ను 120 మార్కులకు నిర్వహించగా మొత్తం 16 మంది విద్యార్థులు 120 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. వీరిలో తమరాల సాయివిష్ణుతేజ, తోట మానస, పిండి జేవీ నరసింహస్వామి, ముల్లు రోహిత్, కొప్పర్తి ఎస్ఎ?సవీ కృష్ణచైతన్య, తోలేటి బి.దియా, రెడ్డి వరుణ్‌కుమార్, భీమిరెడ్డి వీవీ యశ్వంత్, సంగినీడి జైరామ్ (పశ్చిమగోదావరి), జామి చేతన్, శీలం హిమచంద్ర, గొర్లె బాలాదిత్య (విశాఖపట్నం), దామోదరం గౌతమ్, దిరిశాల ఎన్ఎస్ హిమసూర్య (తూర్పుగోదావరి), పూడి చైతన్య (కాకినాడ), వెల్దుర్తి మోక్షిత్ (తిరుపతి) ఉన్నారు.

భారీగా పెరిగిన అభ్యర్థులు

ఈ ఏడాది డిప్లొమా కోర్సులకు పోటీ భారీగా పెరిగింది. గతేడాది 1,39,840 మంది పాలీసెట్ రాయగా ఈసారి 1,63,008 మంది పరీక్షకు హాజరయ్యారు. గతేడాది 1,33,358 మంది అర్హత సాధించగా, ఈ ఏడాది 1,48,950 మంది ఉత్తీర్ణులయ్యారు. అయితే గతేడాది ఉత్తీర్ణత శాతం 95.36 శాతం నమోదవగా ఈసారి అది 91.37 శాతానికి తగ్గింది. గతేడాది రాష్ట్రంలో 82,870 సీట్లు అందుబాటులో

ఉండగా ఈ ఏడాది వాటి సంఖ్య 84,130కు పెరిగింది. సీట్ల సంఖ్యకు రెట్టింపు మంది ప్రవేశ పరీక్ష రాస్తున్నా డిప్లొమా కోర్సుల్లో చేరుతున్న వారి సంఖ్య మాత్రం తక్కువగానే ఉంటోంది. దీంతో ఏటా సీట్లు మిగిలిపోతున్నాయి. ఈ ఏడాది పరీక్ష రాసిన విద్యార్థులు భారీగా పెరగడంతో మొత్తం సీట్లు భర్తీ కావొచ్చని ఉన్నత విద్యాశాఖ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

గిరిజన జిల్లాల్లో ఉత్తమ ఫలితాలు: లోకేశ్

పాలీసెట్‌లో గిరిజన జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం పట్ల మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు, పోలవరం, పార్వతీపురం మన్యం జిల్లాలు అగ్రస్థానంలో నిలిచాయని తెలిపారు. అర్హత సాధించిన వారిలో బాలికలు ఎక్కువమంది ఉండటం మహిళా సాధికారత సాధించే దిశగా తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు.

రాజకీయ నేతలకు రెట్టింపు జరిమానాలు విధించండి: మంత్రి అనిత

క్రైం కౌంటర్ న్యూస్ మే 06: అనకాపల్లి జిల్లాలో 'సురక్షిత రోడ్లు– సురక్షిత జీవితం, మీ భద్రత– మా బాధ్యత' నినాదంతో జరిగిన హెల్మెట్ అవగాహన కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని, రాజకీయ నాయకులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే రెట్టింపు జరిమానా విధించాలని పోలీసులకు ఆమె సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆమె నొక్కి చెప్పారు.

సినిమా



లేటుగా వచ్చాడని ఆ స్టార్ హీరోని రోజంతా ఎండలో నిలబెట్టారు..

నటి తులసి ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మెగాస్టార్ చిరంజీవికి సంబంధించిన అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను చిరంజీవిని మనసారా "అన్నయ్య" అని పిలుస్తానని, ఆయనతో "మంత్రిగారి వియ్యంకుడు", "మగ మహారాజు" వంటి అనేక చిత్రాలలో సోదరి పాత్రలలో నటించానని తులసి తెలిపారు. ముఖ్యంగా "మగ మహారాజు" సినిమా పెద్ద హిట్ అని, అందులో సీతే రాముడి కట్నం అనే పాట ఉందని ఆమె గుర్తు చేసుకున్నారు. చిన్నప్పటి నుండి చిరంజీవి పడిన కష్టాలు, ఆయన ఎదుగుదల తనకు తెలుసని తులసి పేర్కొన్నారు. చిరంజీవి గారి వృత్తి పట్ల అంకితభావం, వ్యక్తిత్వం గురించి తులసి ఒక కీలకమైన సంఘటనను వెల్లడించారు. కోతల రాయుడు సినిమా షూటింగ్ సమయంలో, ఒక పెద్ద నిర్మాత చిరంజీవిని రోజంతా ఎండలో నిలబెట్టి శిక్షించారని ఆమె వివరించారు.చిరంజీవి ఆలస్యంగా వచ్చారనే కారణంతో, అది పాత్రకు సంబంధించినది కానప్పటికీ, ఆయన్ను సాయంత్రం వరకు ఎండలో నిలబెట్టారని తులసి తెలిపారు. చిరంజీవి ఈ సంఘటనను పూర్తిగా మరచిపోయారని, ఆయనే స్వయంగా దీనిని గుర్తుంచుకోలేదని తులసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సంఘటనను చిరంజీవి మరచిపోవడమే ఆయన పెద్దరికానికి, నిరాడంబరతకు, నిజమైన మెగాస్టార్ క్వాలిటీస్‌కు నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. ఏది మనల్ని బాధించిందో దానిని గుర్తుంచుకోకుండా ఉండటమే మంచిదని ఆమె అన్నారు. చిరంజీవి అంకితభావానికి మరో ఉదాహరణగా, మంత్రిగారి వియ్యంకుడు చిత్రంలోని సల సలా పాట చిత్రీకరణను తులసి గుర్తు చేసుకున్నారు.ఊటీలో జరిగిన ఈ పాట రిహార్సల్స్‌లో చిరంజీవి, పూర్ణిమ భాగ్యరాజ్, శుభలేఖ సుధాకర్, తులసి పాల్గొన్నారని ఆమె చెప్పారు. ఆ సమయంలో చిరంజీవి చేతికి నొప్పి ఉన్నప్పటికీ, ఊటీలోని చలిలో సాయంత్రం రెండు రోజుల పాటు రిహార్సల్స్ చేసిన తర్వాతే పాటను చిత్రీకరించారని తులసి వెల్లడించారు. ఇటువంటి అంకితభావం చాలా మందికి తెలియదని, పక్కన ఉన్నవారికే తెలుస్తుందని ఆమె అన్నారు. చిరంజీవి వంటి వ్యక్తిత్వాలు చూపిన అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని, ఏదైనా సాధించాలంటే అంతటి నిబద్ధత అవసరమని తాను నేర్చుకున్నానని తులసి అన్నారు. ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

కూల్ డ్రింక్స్‌తో చిప్స్ కాంబినేషన్ మీకూ ఇష్టమా..?

వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. దీంతో ఉపశమనం కోసం జనాలు చల్లని పానీయాల వైపు ఎక్కువగా ఆకర్షితులవుతారు. మార్కెట్లో రకరకాల చల్లని పానీయాలు అందుబాటులో ఉన్నాయి. కొందరు వాటిని తాగుతూ ఉపశమనం పొందుతారు. మరి కొందరు వాటితో పాటు చిప్స్ కూడా తింటారు. ఇది కొందరికి సర్వసాధారణమైన అలవాటు. కానీ ఆరోగ్య నిపుణుల ప్రకారం ఈ ఆహార కలయిక అంత మంచిది కాదు. ఇది శరీరానికి హానికరం కాగలదని హెచ్చరిస్తున్నారు. మీకు కూడా ఈ అలవాటు ఉంటే వెంటనే ఈ అలవాటును మానేయడం మంచిది. ఇలా చల్లని పానీయాలతో చిప్స్ తినడం వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో ఇక్కడ తెలుసుకుందాం..చల్లని పానీయంతో చిప్స్ ఎందుకు తినకూడదు?

చల్లని పానీయాలలో చక్కెర అధికంగా ఉంటుంది. కొన్ని డ్రింక్స్‌లో కెఫీన్ కూడా ఉంటుంది. ఇది తాత్కాలికంగా శరీర దాహాన్ని తీర్చినప్పటికీ, వాస్తవానికి శరీరాన్ని నిర్జలీకరణానికి గురి చేస్తుంది. వేసవిలో శరీరానికి అవసరమైన నీటి కొరత వల్ల బలహీనత, తల తిరగడం, శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో సమస్యలకు కారణమవుతుంది. అంతేకాకుండా చిప్స్‌లో ఉప్పు, ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. ఇది శరీరంలో నీటి నష్టాన్ని పెంచి, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను దెబ్బతీస్తుంది. అధిక ఉప్పు తీసుకోవడం దాహాన్ని మరింత పెంచుతుంది. దీనివల్ల పదేపదే చల్లని పానీయాలు తాగాల్సి వస్తుంది. ఇది శరీరంలో అసమతుల్యతను పెంచే అవకాశం ఉంది.

ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయంటే..?

ఈ ఆహార కలయికను తరచూ తీసుకుంటే దీర్ఘకాలంలో బరువు పెరగడం, జీర్ణ సమస్యలు, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం కూడా పెరగవచ్చని నిపుణులు అంటున్నారు. ఇది ముఖ్యంగా పిల్లలు, యువతకు మరింత ప్రమాదకరం.

ఉత్తమ ప్రత్యామ్నాయాలు

శీతల పానీయాలకు బదులుగా సహజ పానీయాలను ఎంచుకోవడం మంచిది. ఉదాహరణకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరానికి తేమను అందిస్తాయి. చిప్స్‌కు బదులుగా వేయించిన మఖానా, వేరుశెనగలు, పండ్లు తినడం ఆరోగ్యకరమైన ఎంపిక. వేసవిలో శరీరంలోని నీటి స్థాయిని కాపాడుకోవడం చాలా ముఖ్యం. అందువల్ల అనారోగ్యకరమైన ఆహారం తినడం కంటే సమతుల్య ఆహారం తీసుకోవడం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

మామిడి పండ్లను తినేముందు ఇలా చేయడం తప్పనిసరి..!

మామిడి పండ్ల సీజన్ వచ్చేసింది! అయితే, పండ్ల రాజాను ఆస్వాదించే ముందు మనం చేసే ఒక చిన్న పొరపాటు ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. మామిడి పండ్లను తినే ముందు కనీసం 30 నిమిషాల పాటు నీటిలో ఎందుకు నానబెట్టాలో గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్‌లు చెబుతున్న ఆసక్తికరమైన కారణాలు ఇక్కడ ఉన్నాయి. ఆ వివరాల్లోకి వెళితే..మామిడి పండ్లను నానబెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలు:

ఫైటిక్ యాసిడ్ తొలగింపు: మామిడి పండ్లలో సహజంగానే ఫైటిక్ యాసిడ్ అనే యాంటీ-న్యూట్రియెంట్ ఉంటుంది. ఇది శరీరం ఇనుము , జింక్, కాల్షియం వంటి ఖనిజాలను గ్రహించకుండా అడ్డుకుంటుంది. నీటిలో నానబెట్టడం వల్ల ఈ యాసిడ్ బయటకు వచ్చేస్తుంది.

శరీర వేడి తగ్గుతుంది: మామిడి పండు శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది . దీనివల్ల ముఖంపై మొటిమలు, వేడి గడ్డలు లేదా జీర్ణ సంబంధిత సమస్యలు రావచ్చు. నానబెట్టడం వల్ల పండులోని అదనపు వేడి తగ్గి, శరీరానికి చలవ చేస్తుంది.

రసాయనాల ప్రక్షాళన: సాగు సమయంలో వాడే పురుగుల మందులు పండ్లను త్వరగా పండించడానికి వాడే రసాయనాలు నీటిలో నానబెట్టడం ద్వారా తొలగిపోతాయి. ఇది చర్మ అలర్జీలు, శ్వాసకోశ సమస్యల నుండి రక్షిస్తుంది.

మెరుగైన జీర్ణక్రియ: నానబెట్టిన మామిడి పండ్లను తినడం వల్ల కడుపు ఉబ్బరం, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

ఎంతసేపు నానబెట్టాలి?

మీకు సమయం ఉంటే 1 నుండి 2 గంటల పాటు నానబెట్టడం ఉత్తమం. అంత సమయం లేకపోతే కనీసం 25 నుండి 30 నిమిషాలైనా నీటిలో ఉంచడం మర్చిపోవద్దు. కేవలం రుచి కోసమే కాకుండా, పూర్తి ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ చిన్న చిట్కాను పాటించండి. హ్యాపీ మ్యాంగో సీజన్!

ఢిల్లీ క్యాపిటల్స్ ఘోర పరాభవం..

ఐపీఎల్ 2026 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ (ణజ) పరిస్థితి ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్నట్లుగా తయారైంది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ బ్యాటర్లు మరోసారి చేతులెత్తేయడంతో ఆ జట్టు ఖాతాలో ఒక అత్యంత చెత్త రికార్డు వచ్చి చేరింది. సొంత మైదానంలో కనీసం పోరాట పటిమ చూపలేక 155 పరుగులకే పరిమితమైన ఢిల్లీ, ఈ సీజన్‌లో పవర్‌ప్లేలో అత్యంత దారుణమైన ప్రదర్శన కనబరిచిన జట్టుగా నిలిచింది.పవర్‌ప్లేలో ఢిల్లీ చెత్త రికార్డులు

ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లు పవర్‌ప్లే (మొదటి 6 ఓవర్లు) లో దారుణంగా విఫలమవుతున్నారు. క్రిక్‌బజ్ గణాంకాల ప్రకారం.. నాలుగు కీలక అంశాల్లో ఢిల్లీ ఈ సీజన్‌లోనే అత్యంత చెత్త జట్టుగా నిలిచింది:1. వికెట్ల పతనం: ఇప్పటివరకు పవర్‌ప్లేలో ఏకంగా 21 వికెట్లు కోల్పోయారు.

2. యావరేజ్ రన్స్: ఒక్కో వికెట్‌కు కేవలం 23.85 పరుగులు మాత్రమే సాధిస్తున్నారు.

3. రన్ రేట్: ఓవర్‌కు కేవలం 8.35 పరుగులు మాత్రమే రాబడుతున్నారు.

4. డాట్ బాల్స్: ఏకంగా 46.4 శాతం బంతుల్లో ఒక్క పరుగు కూడా తీయడం లేదు.

సిఎస్‌కె బౌలర్ల ధాటికి విలవిల

ఢిల్లీ పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుందని తెలిసినా, బ్యాటర్లు ఏమాత్రం అప్లికేషన్ చూపించలేకపోయారు. ఓపెనర్ పతుమ్ నిస్సంక (19) ముఖేష్ చౌదరి బౌలింగ్‌లో అవుట్ కాగా, కె.ఎల్. రాహుల్ (12) అకీల్ హొస్సేన్ స్పిన్ ఉచ్చులో చిక్కుకున్నాడు. పవర్‌ప్లే ముగిసేసరికి ఢిల్లీ కేవలం 37 పరుగులు చేసి రెండు వికెట్లు కోల్పోయింది. అక్షర్ పటేల్ వంటి సీనియర్ ప్లేయర్లు కూడా కనీస బాధ్యత లేకుండా పెవిలియన్ చేరడం గమనార్హం.

సొంత మైదానంలో పరాయి జట్టుకు మద్దతు

ఢిల్లీ హోమ్ గ్రౌండ్ అయినప్పటికీ, స్టేడియం అంతా పసుపు మయంగా మారిపోయింది. ధోనీ వస్తున్నాడన్న వార్తతో ఫ్యాన్స్ ఎగబడ్డారు (ధోనీ మ్యాచ్‌కు రాకపోయినా). సిఎస్‌కె.. సిఎస్‌కె.. అన్న నినాదాలతో ఢిల్లీ ప్లేయర్లు మానసిక ఒత్తిడికి గురైనట్లు కనిపించింది. గత మ్యాచ్‌లో కేవలం 75 పరుగులకే ఆలౌట్ అయిన భయం బ్యాటర్ల కళ్లలో స్పష్టంగా కనిపించింది. కరుణ్ నాయర్, నితీష్ రాణాలు పేలవమైన స్వీప్ షాట్లు ఆడి వికెట్లు పారేసుకున్నారు.

రిజ్వీ, స్టబ్స్ పోరాటం వృధా

ఒక దశలో 69 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి ఢిల్లీ కష్టాల్లో పడింది. అయితే ట్రిస్టన్ స్టబ్స్ (31 బంతుల్లో 38), ఇంపాక్ట్ ప్లేయర్ సమీర్ రిజ్వీ (24 బంతుల్లో 40) అద్భుతంగా ఆడి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ కలిసి ఆరో వికెట్‌కు 65 పరుగులు జోడించడంతో ఢిల్లీ 155 పరుగుల గౌరవప్రదమైన స్కోరు సాధించగలిగింది. కానీ, టాప్ ఆర్డర్ చేసిన నష్టం ముందు ఈ స్కోరు సరిపోలేదు. చివరికి సంజు శాంసన్ మెరుపు ఇన్నింగ్స్‌తో సిఎస్‌కె ఈ లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.